ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 04, మార్చి 2024 16 పేజీలు





16వ పేజీలో...

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

### కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మార్చి 3, ప్రభాతవార్త:**
ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ధరణి పర్యవేక్షకులతో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్

# విప్లవ పార్టీలు ఏకం కావాలి



- కారు చీకట్లో కాంతిరేఖ ప్రజాపంథా మాస్‌లైన్
- మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థల విధ్వంసం
- మోడీ చేతుల్లోంచి దేశాన్ని రక్షించుకోవాలి
- మాస్‌లైన్ బహిరంగ సభలో వక్తలు

**ఖమ్మం, మార్చి3, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-**
దేశంలోని వామపక్ష విప్లవ పార్టీలు ఏకం కావాలని సిపిఐ(యంయల్) ప్రజాపంథా మాస్‌లైన్ బహిరంగ సభ వేదికగా 3 విప్లవ పార్టీల అగ్ర నాయకులు ఆకాంక్షించారు. సిపిఐ(యంయల్) ప్రజాపంథా, పిసిసి, సిపిఐయంయల్ఆర్‌బి పార్టీలు రాజకీయ సైద్దాంతిక చర్చల తర్వాత సిపిఐయంఎల్ మాస్‌లైన్ పార్టీ పేరుతో ఒకే వేదిక మీదకు వచ్చాయని వారు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం

2 లో..





## ప్రజా సంక్షేమమే.. ధ్యేయం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తుంది
- బడ్జెట్లో విద్యకు ప్రభుత్వం పెద్దపీట
- పర్యాటక ప్రాంతంగా జాలిముడి ప్రాజెక్టు అభివృద్ధి

**(మధిరరూరల్/ఎర్రుపాలెం-ప్రభాతవార్త):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పది సంవత్సరాలు అధికారంలో ఉండి అమలుచేయని గత బీఆర్ఎస్ పాలకులు మూడు నెలలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్యారెంటీలు అమలుచేయడం లేదని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తుందని ఎద్దేవా చేశారు.

16 లో..



2 లో..

- సీఎంను కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే
- కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖాయం
- నిధుల కోసం కలిసానంటున్న ఎమ్మెల్యే
- తెల్లం వైఖరితో బీఆర్ఎస్‌కు షాక్
- గెలిపించిన నేతల పరిస్థితి అగమ్యగోచరం

# ఎమ్మెల్యే హైడ్రామా!

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఇది రాజకీయ హైడ్రామా ...! సిసీ పక్కాలో భారీ స్కెచ్ ...! ఉహకందిన వ్యూహమే ..! భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం కాంగ్రెస్ వైపు పరుగులు ...! సీఎం రేవంత్‌తో చర్చలు ...! నిధుల కోసమే కలిసానని చెబుతున్నా .. కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖాయమే అన్న

# ఇదెక్కడి న్యాయం?

- ఆర్అండ్‌బిలో అటవిక రాజ్యం
- పనులు చేయించుకున్నారు- బిల్లులు ఎగ్గొట్టారు
- ఏళ్ళు గడుస్తున్నా దిక్కులేని దుస్థితి
- గగ్గోలు పెడుతున్న కాంట్రాక్టర్లు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
వరదలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల విషయంలో ఆర్అండ్‌బి వేస్తున్న వేషాలు అనాగరికంగా ఉన్నాయి. అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి-రంగాపురం గ్రామాల మధ్య పారుతున్న పెదవాగు వద్ద ఈ ప్రభుత్వ శాఖ నిర్వాకం తెలిస్తే ముక్కున వేలేసుకుంటారు. 28 నెల్లక్రితం గశ్వరరావు అనే ఓ కాంట్రాక్టర్‌తో ఇక్కడ లోలెవెల్ కాజ్‌వే (తాత్కాలిక) కట్టించి, తనికి ఇప్పటిదాకా బిల్లులు చెల్లించలేదు. అత్యవసర పనికాబట్టి హడావిడిగా పనిచేయించుకుని, మొండి చేయి చూపిస్తున్నారు. విషయానికి వస్తే.,2021 సంవత్సరం ఆగష్టు నెలలో వచ్చిన భారీ వర్షాలకు ఈ వాగుమీద అంతకుముందెప్పుడో నిర్మించిన సప్టా కొట్టుకుపోయింది. దీంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయనే ఆలోచనతో.,స్థానిక ఆర్అండ్‌బి ఇంజనీర్లు తిరిగి దాన్ని పునరుద్ధరించారు. 04.12.2021 నుంచి 09.12.2021 తేదీల మధ్యన పూర్తిచేశారు.



2వ పేజీలో...

# ఈ అధికారి మాకొద్దు

- నోటు ఇస్తే... నో డౌట్...
- ల్యాండ్ కన్వర్షన్, రిజిస్ట్రేషన్, పహణీలకు ఒక్కో రేటు
- కాసులు కురిపిస్తే నిమిషాల్లో పనులు
- సంతకానికో రేటు చొప్పున వసూలు చేస్తున్న అధికారి
- రెవెన్యూ అధికారి తీరుపై పలువురి ఆగ్రహం
- లంచం ఇస్తే అన్ని పనులు జరిగినట్లే



2వ పేజీలో...

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

# విప్లవ పార్టీలు ఏకం కావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆయా పార్టీల ఆవిర్భావ సభ రవన్న,సంతోష్‌రాణా మైదానంలో కెచ్చల రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ప్రతిప్‌సింగ్,పోటు రంగారావు,సుభాష్‌దేవ్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడి పరిపాలనలో దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలన్ని విధ్వంసం అయ్యాయని వారు పేర్కొన్నారు. మోడీ పరిపాలన నియంత పరిపాలనను కల్పిస్తుందని మోడీ చేతుల్లోంచి ఈ దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. సిపిఐయంయల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు ప్రాధాన్యం తగ్గుతుంది అనుకుంటున్న తరుణంలో అనేక రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాలు నడుపుతున్న మూడు కమ్యూనిస్టు పార్టీలు ఏకమై మాస్‌లైన్ పేరుతో ముందుకు రావడం కారు చీకటిలో కాంతిరేఖ వంటిదని అన్నారు. విప్లవోద్యమాల నిర్మాణం కోసమే ఈ పార్టీ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై దాడులు నిర్బంధాలు జరుగుతున్నాయని మోడీ ప్రభుత్వం రైతుల నెత్తురు త్రాగే ప్రభుత్వంగా ముద్ర పడిందని విమర్శించారు. రామరాజ్యం అంటే రైతుల్ని హింసించేది కాదని ఆయన అన్నారు.రానున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలన్ని ఏకంకాక తప్పదని ఆయన పేర్కొన్నారు.బహిరంగ సభలో మాస్‌లైన్ నేత ప్రతిప్‌సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ ఐక్యతకు ముందు గతంలో జరిగిన ఓ పెద్ద తప్పిదాన్ని విప్లవ పార్టీలు గుర్తించాయని దాన్ని సరిచేసేందుకు భవిష్యత్తులో బలమైన విప్లవోద్యమ నిర్మాణం కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకే సైద్ధాంతిక అవగాహనతో ముందుకు వెళ్లుతున్నామన్నారు. ఖమ్మంలో విప్లవ పార్టీల ఐక్యత మహాసభ జరగడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ ప్రాంతం ప్రజా పోరాటాలకు వేదికగా నిలిచిందని ఠాగూర్ అన్నారు. సిపిఐ, ఆ తర్వాత సిపియం ఏర్పడిందని సిపియం నుంచి నాగి రెడ్డి, కొల్ల వెంకయ్య, సంద్ర పుల్లారెడ్డి వచ్చిన తర్వాత రానురాను విప్లవ పార్టీలు బలహీన పడ్డాయని అన్నారు. మొదటి సారి విప్లవ పార్టీలు కలిసి అతి పెద్ద కమ్యూనిస్టు పార్టీగా అవతరించాలనే లక్ష్యంతో సభలు నిర్వహిస్తున్నామన్నారు.ఖమ్మంలో జరిగిన ఈ కలయిక చారిత్రాత్మకమైన ఘట్టంగా ఠాగూర్ అభివర్ణించారు. మొదటి సారి పెట్టుబడిదారి సమాజం నుండి సోషలిజం సమా జం వైపు మళ్లించడానికి మాస్‌లైన్ ఏర్పడిందని అన్నారు. బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను ప్రయోగిస్తూ ప్రశ్నించే వాళ్లను భయపెడుతుందని అన్నారు.బిజెపికి ప్రత్యామ్నయంగా ఇండియా వేదిక వస్తుందని ఇది అధికారానికి ప్రత్యామ్న యంకానే కాంగ్రెస్ బిజెపి సిద్దాం తాలకు ప్రత్యామ్నయం కాదన్నారు.మణిపూర్ రాష్ట్రంలో మారణహోమం జరుగుతున్న మహిళలను వివస్త్రలను చేస్తుంటే కూడా మోడీ కనీసం ఒకసారి కూడా పర్యటిం చలేదన్నారు.మోడీ వాటా స్రప్ యూనివర్శిటి ప్రజల మెదళ్లను విషపూరితం చేస్తుం దన్నారు. అయోధ్య రాముడు, మసీదులు కూల్చివేతలే తనకు అధికారాన్ని ఇస్తాయని బిజెపి భావిస్తుందన్నారు. బహిరంగ సభకు ముందు నగరంలో మాస్‌లైన్ ఆధ్వర్యంలో భారీ ప్రద ర్శన నిర్వహించారు. కోయ కొమ్ము డాన్సులు ఆకట్ట కున్నాయి. బహిరంగ సభలో సంజయ్‌సింఘీ సిపిఐ యంయల్ నుంచి సుభాష్‌దేవ్ ఆర్ఐ నుంచి దినేష్ గుహాయ్, పిసిసి నుంచి కెజె రామచంద్రన్,ప్రజాపంథా కె.రమ,గుమ్మడి నర్సయ్య, ఆర్.చంద్రశేఖర్, పూజారి, జీవన్‌కుమార్ తమిళనాడు రవిబాబు,కేరళ ప్రవీణ్‌నదీన్ పాల్గొన్నారు.

# ఇదెక్కడి న్యాయం ?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆగస్టులో వాగు ఉధృతికి తుడిచిపెట్టుకుపోతే, ఆ తరువాత నాల్గు నెల్లకి గానీ అధికారులు దీనివైపు చూడలేదు. ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతుంటే పలు దినపత్రికలు ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రచురించాక గానీ అధికారుల్లో కదలిక రాలేదు. నాటి ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు కూడా దీన్ని పరిశీలించి, ఏదోఒకటి చేసి పరిస్థితిని చక్కదిద్దమని చెప్పాకే బండి కదిలింది. ఉన్నతాధికారులు స్థానిక ఇంజనీర్ల వెంటపడటం మొదలెట్టారు. "మీరు ఏదోలా కిందామీదా పడి సప్తా సరిచేయాలని" హుకుం జారీ చేశారు. నిజానికి ఇది "ఎఫ్‌డిఆర్" అంటే వరదలకు దెబ్బతిన్న ప్రజాహిత పనుల పునరుద్ధరణ అనేది అత్యవసరవగా తీసుకుంటారు. వీటికి టెండర్లు ఉండవు. సాధారణంగా ఈ ప్రభుత్వ శాఖలో పనులు చేసే ఏదేని కాంట్రాక్టర్‌లను బతిమాలి.,ముందు కథ నడిపిస్తారు. తర్వాతెప్పుడో గ్రాంటు వస్తే అప్పుడు బిల్లు చెల్లించడం సర్వసాధారణం. ఆ బాధలన్నీ డిఇఇ-ఎఇ స్థాయి



ఇంజనీర్లే పడాల్సి వస్తుంది. ఇక్కడా అదే జరిగింది. కాకపోతే పెద్దకాంట్రాక్టర్లెవరూ మునుపటివలె ఇలాంటి అనామత్ ఖాతాల జోలికి రావడంలేదు. ఎందుకంటే తెలంగాణా ఆర్‌అండ్‌బి గల్లా నిండుకున్నందున మొఖం చాటేస్తున్నారు. మొహమాటాలను వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో స్థానిక ఇంజనీర్లకు సంకట పరిస్థితి ఎదురైంది. ఎలాగైనా ఈ సప్తా పూర్తిచేయాలని, అందుకు ఎవరో ఒక బకరాని చూడమని పై అధికారులు తీవ్ర వత్తిడి తెచ్చారు. క్షేత్రస్థాయిలోనేమో అలా బుక్కవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. దీంతో డిఇఇ-ఎఇ లు కొన్నాళ్ళు మానసికంగా నలిగిపోయి, చివరికి "తుమ్మల నాగేశ్వరరావు" అనే ఒక చిరుగుత్తేదారుని వలేసి పట్టారు. అతనితో రూ.5.90 లక్షల విలువైన పనిచేయించారు. ఇది అంతకుముందే ఉన్న చప్టాకనుక, ఇక్కడ డైవర్షన్‌కి అవకాశం లేదుకనుక, పైపులు వేసి రోడ్డుని పునరుద్ధరించారు. జిఎస్‌టి-సీనరేజ్ తదితరాలు పోను ఆ పేద కాంట్రాక్టర్‌కి రూ.3.75లక్షల బిల్లు రావాలి.

2721.08.2023.,08.01.2024.,24.01.2024 తేదీల్లో స్వయంగా జిల్లా కలెక్టర్‌ని కలిసి మొరపెట్టుకున్నాడు. ఇన్ని మాసాలుగా దీనికోసం ఆ బాధితుడు చెప్పులరిగేలా తిరుగుతున్నాడు. కనపడ్డ ఉన్నతాధికారికల్లా లిఖితపూర్వక విజ్ఞప్తులు చేసుకుంటున్నాడు. కనపడ్డ దేవుళ్ళందరి దగ్గరా ఇదే ఘోష. అబ్బే ఎక్కడా కనికరం లేదు. పైగా ఇదే డిపార్ట్‌మెంట్‌కి చెందిన ఓ ఉన్నతాధికారి ఈ విషయంలో చాలా బాధ్యతారాహిత్యంతో ప్రవర్తించారని బాధితుడు వాపోతున్నారు. " ఈ పనికి టెండర్ ఉందా ? మీకు అగ్రిమెంట్ ఇచ్చారా ? ఎక్కువ మాట్లాడొద్దు" వంటి వంకర టింకర ప్రశ్నల్ని వేసినట్టు వాపోయాడు. వరదలకు దెబ్బదిన్న పనులను చక్కదిద్దడానికి టెండర్లు పిలిచి, అగ్రిమెంట్లు కుదుర్చుకుని ఎప్పుడో తాపీగా ఆ పనులు చేయరనే విషయం పెద్దసార్‌కి తెలియక కాదు. అదోరకమైన మానసికదౌర్భల్యం. ఇక్కడ ఇంకో విషయాన్ని చెప్పాలి. సప్తా కొట్టుకుపోయినప్పుడు పత్రికల్లో వార్తలొస్తే, తక్షణం బాగుచేయాలని తాఖీదులిచ్చింది కూడా ఈ సారే. ఏరుదాటాక బోడి మల్లయ్య సామెతలా.,ఆయన పని పూర్తయి పోయిందిగా., పోతే పోయేది నిరుపేద కాంట్రాక్టరేగా. ఇది ఈ శాఖలోని అనాగరిక పోకడలు. పెద్దకాంట్రాక్టర్లెవరూ పట్టించుకోకపోతే.,ఏదో ఒక చిన్న వ్యక్తి తమ పరువుకాపాడాడనే కనికరం లేకుండా ఇలా వ్యవహరించడాని న్న ఏమనాలి. ఈ అధికారులు ప్రస్తుతం బదిలీపై వెళ్లిపోయారు కూడా. ఇక దిక్కెవరో తెలియదు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి కనీసం జిల్లాకలెక్టర్ దృష్టికైనా తెచ్చి, ఏదో ఓ గ్రాంటు తెప్పించి ఆ పేదకిస్తే ఆ కుటుంబం ఉసురు తగలకుండా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం ఎలా మరి ? ఇప్పటికే ఆర్‌అండ్‌బి లో పనులంటే గుత్తేదారులు జడిసిపోతున్నారు. బాబోయ్ వీటి జోలికి మేము రామని పారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సమస్యకు ఏదో ఒక పరిష్కారం చూపకుంటే మనమంతా పాతరాతి యుగం నాటి కాలానికి వెనక్కివెళ్లి బతకడం మేలనే భావనలు వ్యక్తమవుతున్నాయి.

# ఎమ్మెల్యే హైడ్రామా ...!

**(మొదటి పేజీ తరువాయి..)**

చర్చ సాగుతోంది ...! తెల్లం వైఖరి బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చింది ...! జరుగుతున్న పరిణామాలను బీఆర్ఎస్ అధిష్టానం ఆసక్తిగా గమనిస్తున్నట్లు వినికిడి ...! ఒక వేళ కాంగ్రెస్‌లో తెల్లం చేరితే గెలిపించిన నేతల పరిస్థితి అగమ్యగోచరమే...! ఏ గూటి పక్షులు ఆ గూటికే చేరుతాయన్న చందంగా తెల్లం కదలికలు ముమ్మర మయ్యాయి ...! భద్రాచలం నియోజకవర్గంలో రాజకీయాలు హీటెక్కాయి ...! ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం .....

**-సీఎంను కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే**

భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అకస్మాత్తుగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ముందు ప్రత్యక్షమయ్యారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టాయి. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే కలిసానని డా.తెల్లం వెల్లడించారు. ఇటీవల కాలంలో డా.తెల్లం వెంకట్రావు పార్టీ మార్పు వైఖరిపై అనేక కథనాలు వెలువడ్డాయి. ఆయన పార్టీ మారడం తథ్యమని విస్తృతప్రచారం జరిగింది. దీనికి ఊతం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం ఇక ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం లాంఛనమేనన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. విడుదల అయిన ఫోటోలో ఎమ్మెల్యే తెల్లంతో పాటు ఆయన సహచరిణి కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే డా.తెల్లం గురువుగా చెప్పబడుతున్న జిల్లా మంత్రి పొంగులేటి కూడా ఈ ఫోటో కనిపించడం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. మరికొద్ది రోజుల్లోనే డా.తెల్లం కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం ఊపందుకుంది.

**-తెల్లం వైఖరితో బీఆర్ఎస్‌కు షాక్**

డా.తెల్లం వెంకట్రావు భద్రాచలం పట్టణంలో ప్రముఖ వైద్యులు. గతంలో ప్రభుత్వ వైద్యుడిగా కూడా పనిచేశారు. తొలి సారి వైఎస్సార్‌సీపీ తరుపున తొలిసారి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తరువాత బీఆర్ఎస్‌లో చేరి భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్‌లో రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో అకస్మాత్తుగా డా.తెల్లం కాంగ్రెస్ పార్టీలో తన గురువు పొంగులేటితో కలిసి చేరారు. కానీ ఆఖరి క్షణంలో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా బరిలో నిలిచి విజయం సాధించారు. కాంగ్రెస్ తరుపున ఎన్నికల్లో పోటీ చేసిన పొదెం వీరయ్యపై 5వేల స్వల్ప ఓట్ల మెజార్టీతో డా.తెల్లం గెలుపొందారు. ఈ ఎన్నికల్లో వీరయ్య విజయం దాదాపు ఖాయమైనప్పటికి ఎన్నికల ముందు రెండు రోజుల్లో అందరి అంచనాలు తారు మారు అయ్యి తెల్లంను గెలుపు వరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు భద్రాచలంలో మకాం పెట్టి తన ఎత్తులుపైఎత్తులు వేసి తెల్లం విజయంలో కీలకభూమిక పోషించారు. సీఎం కేసీఆర్ తెల్లంపై ఎటువంటి అనుమానం లేకుండా ఆఖరి క్షణంలో సైతం బీఆర్ఎస్ టిక్కెట్ కేటాయించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా డా.తెల్లం కడవరకు తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని పదే పదే చెప్పుకుంటూ వచ్చారు. ఇటీవల భద్రాచలంలో బీఆర్ఎస్ అగ్రనేత హరీష్‌రావు పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. అయితే అకస్మాత్తుగా ఆయన ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం చర్చనీయాం శమైంది. కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖాయమని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కలిసానని చెపుతున్నా ఇదంతా హైడ్రామా అని పలువురు చర్చించు కుంటున్నారు. రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంపీల బృందం మేడిగడ్డ పర్యటనకు వెళ్ళగా దానికి డా.తెల్లం దూరంగా ఉన్నారు. గత మూడు రోజులుగా హైదాబాద్‌లో మకాం పెట్టిన తెల్లం వ్యూహంలో భాగమే సీఎంను కలిశారని తెలుస్తోంది. మంత్రి పొంగులేటి ఆశీస్సులు ఎప్పటి లాగానే ఇప్పుడు కూడా డా.తెల్లంకు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికల ముందు నుండి ఇదంతా రాజకీయ వ్యూహంలో భాగమేనని అనుకున్నది అనుకున్నట్లుగా పథకం అమలు అవుతుందని పలువురు భావిస్తున్నారు. ఒకవేళ తెల్లం కాంగ్రెస్‌లో చేరితే బీఆర్ఎస్‌కు ఇది పెద్ద షాకేనని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో బీఆర్ ఎస్‌కు చెందిన పలువురు భద్రాచలం ఎమ్మెల్యే గిరిని ఆశించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికి బీఆర్ఎస్ అధిష్టానం తెల్లంవైపే మొగ్గుచూపింది. అంతేకాకుండా అప్పటి వరకు నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న బాలసాని లక్ష్మీనారాయణను మార్చి వేసి తాతమధును తెరపైకి తీసుకువచ్చి తొలిసారిగా భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. జరుగుతున్న పరిణామాలను బీఆర్ఎస్ అగ్రనేతలు ఆసక్తిగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తెల్లం కాంగ్రెస్‌లో చేరతారా లేక బీఆర్ఎస్‌లోనే ఉంటారా అన్నది మరికొద్ది రోజుల్లోనే తేలే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఒకవేళ తెల్లం కాంగ్రెస్‌లోకి వెళితే ఆయనను గెలిపించిన బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇతర పార్టీలకు చెందిన కొంతమంది కీలక నేతలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుని ఎన్నికల్లో తెల్లం గెలుపుకు చక్రం తిప్పారు. మరి వీరి పరిస్థితి ఎలా ఉండబోతుందో అంతుచిక్కని విధంగా మారింది. తెల్లంతో పాటు కాంగ్రెస్‌కు వెళ్తారా .. లేక బీఆర్ఎస్‌లోనే కొనసాగుతారా అన్నది కూడా తేలాల్సి ఉంది. ఏదేమైనా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయం వేడెక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా భద్రాచలంపైన జోరుగా చర్చలు జరుగుతున్నాయి. తెల్లం కాంగ్రెస్‌లోకి వెళితే రాష్ట్రంలో ఉన్న ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇక కాంగ్రెస్ బాట పడతారన్న చర్చ తెరపైకి వచ్చింది.

# ఈ అధికారి మాకొద్దు...

**కొత్తగూడెం, మార్చి 2 - ప్రభాతవార్త:**

"ఎవరైనా సరే... ఎప్పుడైనా సరే... మనం ఎక్కువగా వింటున్న మాట ఏంటంటే... మీ వ్యాపారం మూడు పువ్వులు... ఆరు కాయలుగా వర్ధిల్లాలి.. పెట్టుబడికి మించి లాభం ఉండాలి... అంటూ దీవించడం పరిపాటి... అయితే సదరు అధికారి మండల రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాను చేస్తుంది ప్రభుత్వ కొలువే అయినా ఆమెకు కాసులు కురిపించే వ్యాపారమనే చెప్పక తప్పదు... ప్రభుత్వం లక్షల్లో జీతం ఇచ్చినా అవి చాలవన్నట్లు సంతకానికో రేటు చొప్పున వసూలు చేయడం ఆమెకు పరిపాటిగా మారిందనే చెప్పాలి. ఆమె గురించి తెలిసిన వారు వామ్మో... మాకు ఈ అధికారి వద్దు బాబోయ్... అంటూ ప్రజలు చెప్పుకనే చెప్తున్నారు... సదరు అధికారి తీరు చూసిన వారు విస్తు చెంది ఈ మాటలు చెప్తున్నారు..." వసూళ్లకు అడ్డాగా సుజాతనగర్ ఎంఆర్‌వో ఆఫీస్ మారిందనేది అందరికీ తెలుసు... ఎంఆర్‌వో ఆఫీస్‌కు ఏదైనా పని నిమిత్తం వెళ్లాలంటే జేబులో ఎంత కాదనుకున్నా వెయ్యి రూపాయలు ఉంటేనే ఎంఆర్‌వో ఆఫీస్‌కు వెళ్లాలని ప్రజలకు ఇప్పటికే అర్థమైపోయింది... ఎందుకంటే అక్కడవసూళ్ల పర్వం అలా నడుస్తోంది..."

"ఎవరైనా సరే మండల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు వారు వారు విధులు నిర్వహించే ప్రాంతాల్లోనే నివాసం ఉండాల్సి ఉంటుంది. అయితే సదరు సుజాతనగర్ రెవెన్యూ అధికారి మాత్రం ఖమ్మం నుంచి వస్తున్నారు. రోజూ వచ్చిపోతుండటం, అసలు ఆఫీస్ టైం కంటే లేట్‌గా రావడం, ఆవిడ బయలేరినప్పటి నుంచి కారు దిగేంత వరకు ఫోన్‌లోనే అన్ని సెటిల్‌మెంట్‌లు చేసుకుంటారు... తీరా వచ్చాక... ఏమైంది... ఎందుకు ఆలస్యమైందని అడిగితే నేను ఫీల్డ్ విజిట్‌కి వెళ్లాను.. మళ్లీ వెళ్లాలి అంటూ తనను ఎవరు కలవడానికి వచ్చినా సరే ఇదే సమాధానం ఇస్తూ దాటవేస్తున్నారు. ఎవరైనా కాసులు ఇస్తారని తెలిస్తే మాత్రం వెంటనే ఆపనిని ముందూ వెనుక ఆలోచించకుండా.. అసలు ఏమైనా పత్రాలు సరిగ్గా ఉన్నాయా లేవా అని ఆలోచించకుండానే సంతకాలు చేయడం అలవాటుగా మారిందనే చెప్పాలి.. నిరుపేదలు కుల, ఆదాయ, లోకల్ ఏరియా, రెసిడెన్షియల్ సర్టిఫికెట్ల కోసం వస్తే ఎంత కాదనుకున్నా అక్కడ ఉండే సిబ్బంది ముక్కుపిండి మరి వసూలు చేసుకొని.. మీ ఫైల్‌పై సంతకం పెట్టాలంటే డబ్బులు ఇస్తేనే జరుగుతుందని బాహాటంగానే చెప్తున్నారు....

- ఈ అధికారి మాకొద్దు...

"సుజాతనగర్ రెవెన్యూ అధికారి తీరుపై విస్తుచెందిన ప్రజలు ఈ అధికారి మాకొద్దు బాబోయ్ అంటు చెప్తున్నారు... ల్యాండ్ కన్వర్షన్‌కు రూ.15 వేలు, రిజిస్ట్రేషన్‌కు రూ.10 వేలు, బోర్ పర్మిషన్ కోసం రూ.3 వేలు, పహనీ నకళ్లకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు, ప్రతీ నెలా జ్యూస్, కాఫీ, వాటర్ బాటిళ్లు, ప్రతీరోజు సంతాలు ఖర్చు తోటి అధికారి, సిబ్బంది ద్వారా రూ.5 వేల నుంచి రూ.8 వేలు, అయితే సుజాతనగర్ సెంటర్‌లో ఉన్న ఓ షాపులో ఖాతా పెట్టకొని ఫోన్‌పే ద్వారా చెల్లింపులు చేస్తుంటారని పలువురు చెప్తున్నారు. అయితే సుజాతనగర్ మండలానికి చెందిన ఓ పార్టీ మండల అధ్యక్షుడి సోదరుడికి చెందిన ప్రాపర్టీ ఫైల్‌పై సంతకం చేసేందుకు సదరు అధికారి రూ.25 వేలు లంచం తీసుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నేరుగా కాకుండా కిందిస్థాయి సిబ్బంది వసూలు చేసి ఆమెకు ముట్టజెప్తుంటారు. అయితే రైతులతో సత్సంబంధాలు కలిగి ఉండాల్సిన అధికారి అసలు ఎవరితో ఎలాంటి సంబంధం లేకుండా ఉంటారని, ఏ పని కోసం వెళ్లినా కిందిస్థాయి సిబ్బంది ముందుకొచ్చి డబ్బులు వసూలు చేయడం.. ఇంత ఇస్తే మేడం గారు సంతకం చేస్తారని చెప్పి మరీ వసూలు చేయడం మరీ విడ్డూరంగా ఉందని అంటున్నారు. ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ లంచం తీసుకొని పనిచేస్తున్న సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం




*తల్లాడ, మార్చి 03, ప్రభాతవార్త*

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిను ఆదివారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సన్మానించారు. ముందుగా మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. అనంతరం గొడుగునూరి లక్ష్మీరెడ్డి ఇంటికి వెళ్ళగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాగమయిని సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ వెంకట నారాయణరెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమిశెట్టి నాగన్న, మూకర ప్రసాద్, బొడ్డు రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఫొటో ఉంది

## మా కూతురిని చూపించండయ్యా..

### ప్రేమ వివాహం చేసుకున్న యువతి తల్లిదండ్రుల ఆవేదన
### మూడురోజుల్లో చూపిస్తామంటూ పోలీసుల హామీ



*ఖమ్మం రూరల్, మార్చి03, ప్రభాతవార్త*

అల్లారుముద్దుగా పెంచుకున్న కన్న కూతురిని కళ్లారా చూసేందుకు మూడు సంవత్సరాల నుంచి తల్లిదండ్రులు పడుతున్న వేదన కన్నీరు తెప్పిస్తుంది. ప్రేమిస్తున్నానంటూ ఓ యువకుడు తమ కూతురిని తీసుకెళ్లి నాటి నుంచి తమకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్ చుట్టూ తిరిగి విసిగి వేశారి పోయారు. ఇక తట్టుకోలేక కూతురిని ప్రేమ వివాహం చేసుకున్న యువకుని చెల్లి పెళ్లి వద్దకు వెళ్లి తమ కూతురిని చూపించాలంటూ న్యాయం పోరాటం చేసిన ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది.

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన షేక్ హుస్సేన్, షాహిన్ దంపతుల కుమార్తె సమీనాను ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డకు చెందిన తాటి రామారావు, ఉమల కుమారుడు తాటి తేజ మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ యువతి తల్లిదండ్రులు తమ కూతురిని చూపించాలంటూ పోలీసు స్టేషన్ చుట్టూరా తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 22న తల్లిదండ్రులు తమ కూతురిని చూపించాలని సిపి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు వారి కుమార్తెను వాట్సప్ వీడియో కాల్ ద్వారా చూపించారు. అయితే తమతో మాట్లాడిన కుమార్తె తనను రూంలో బంధించారని, తనను తీసుకెళ్లాలని కోరినట్టు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో యువకుడి చెల్లి వివాహం పల్లెగూడెంలో ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహిస్తున్న విషయం తెలుసుకన్న యువతి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి వెళ్లి తమ కూతురిని చూపించాంటూ కోరారు. కాని అక్కడ యువకుడు, యువతి లేకపోవడంతో వారు మరింత ఆందోళనకు గురైయ్యారు. కాని వివాహాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఈ ఘటన తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని యువతి తల్లిదండ్రులతో మాట్లాడారు. మూడు రోజుల్లో వారి కూతురిని చూపించే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. దీంతో వారు వెను దిరిగారు. ఏది ఏమైనప్పటికి తమను విడదీస్తారేమోనే భయం ప్రేమికుల్లో, తమ కన్నపేగు కళ్లారా చూసుకోవాలనే తపన తల్లిదండ్రులది అక్కడ కనిపించింది.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

*ముదిగొండ,మార్చి 3, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని పారిశ్రామిక ప్రాంతంలో ఉత్తర ప్రధేశ్‌కి చెందిన గ్రానైట్ కార్మికుడు చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం..... మృతుడు రితేష్‌కుమార్ గౌతమ్ (24) సంవత్సరాలు అనారోగ్య కారణం వలన ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఈ ఘటనపై ముదిగొండ ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నీళ్ళు ఇంటింటికి ఇచ్చామని మోసం చేసిన బీఆర్ఎస్ పాలకులు




*ఖపెనుబల్లి రూరల్, మార్చి 03, ప్రభాతవార్త*

మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు ఇంటింటికి ఇచ్చామని బీఆర్ఎస్ పాలకులు ప్రజలను మోసం చేశారని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మండల పరిధిలోని ముత్తగూడెం, చింతగూడెం గ్రామంలో నియోజకవర్గ వ్యాప్తంగా కోటి రూపాయల ఎస్డీఎఫ్ నిధుల నుండి వేసవి కాలం నీటి సమస్యను ఎదుర్కొనేందుకు గాను గ్రామ ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బోర్‌వెల్స్, మోటార్స్ ప్రారంభ భూమి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అత్యవసరం ఉన్న ప్రతి గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులు క్రింద బోర్లు వేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గూడూరు మాధవరెడ్డి, వేముల కృష్ణయ్య, రాజబోయిన కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మామిళ్ళ సత్యనారాయణ, మిట్టపల్లి కిరణ్‌బాబు, గోదా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.


### కల్లూరు మండలంలో 98 శాతం పల్స్ పోలియో నమోదు



*కల్లూరు, మార్చి 03, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు వైద్యులు నవ్యకాంత్, తబస్సుమ్‌లు తెలిపారు. ఉదయం గం. 7.00ల నుండి సాయంత్రం గం.6.00 వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎంపిపి బీరవల్లి రఘు ప్రారంభించారు. 0 నుండి 5 సంవత్సరాల్లోపు 3410 మంది ఉండగా, 3341 మంది పిల్లలకు చుక్కలు వేయగా మండలంలో పల్స్ పోలియో 98 శాతం పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన నేడు, రేపు ఇంటింటి సర్వేల్లో భాగంగా సిబ్బంది చుక్కలు వేస్తారిన తెలిపారు. సంచార జాతులైన మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్ర కూలీలకు రెండు సంచార బృందాలుగా ఏర్పడి అవాసా ప్రాంతాలకు వెళ్ళి పోలీయో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 51 కేంద్రాల ద్వారా ఆరోగ్య కార్యకర్తలు 19 మంది, అంగన్‌వాడీ టీచర్లు 105 మంది, ఆశ కార్యకర్తలు 75 మంది, ఉప కేంద్ర వైద్యులు శ్రీవిద్య, శ్రీజన్య, సాకేత్, పర్యవేక్షకులు రామారావు, శ్రీకర్, ఆసుపత్రి సిబ్బంది, పలువురు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన పోడు భూముల బాధితులు



*పెనుబల్లి, మార్చి 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామ బహుజనుల పోడు భూములపై అటవీశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై 20 ఏళ్ళుగా పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న బహుజనుల భూములు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆదివారం బాధితులతో కలిసి ఎమ్మెల్యే మట్టా రాగమయికి గ్రామ పెద్దలు వినతిపత్రం సమర్పించి, ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే అటవీశాఖ అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పోడు భూముల బాధితుల జోలికి వెళ్ళకుండా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎమ్మెల్యేకు పోడు భూముల బహుజనులు, గ్రామ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కళారంగాన్ని ఆదరించే డీపీఆర్వో శీలం శ్రీనివాస్




*కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:*

జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాస్ బదిలీ అయిన సందర్భంగా జిల్లా సాంస్కృతిక సారధులు, కవులు, కళ్ళాకారులు ఏర్పాటు చేసిన శీలం శ్రీనివాస్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో గజల్ కవి రాజేష్ పాల్గొని గజల్స్ వినిపించారు. డీపీఆర్వో శ్రీనివాస్ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి ఉత్తమ అధికారిగా జిల్లాకు ఎంతో సేవ చేశారని, కవులకు, కళాకారులకు వెన్నుదన్నుగా ఉంటూ వారిని ప్రోత్సహించే వారని, ఎప్పుడూ అధికార దర్పాన్ని ప్రదర్శించేవారు కాదని, అందరితో ఆత్మీయంగా ఉండే వారని, అలాంటి వ్యక్తి బదిలీపై జిల్లాను వీడటం కొంత బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## పాల్వంచలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే




*పాల్వంచ, మార్చి 3 - ప్రభాతవార్త:*

ప్రజల ఆశలు, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అవధుల్లేని అభివృద్ధిని సాధించి చూపెడతామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.




పాల్వంచ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్తాపన చేశారు. ముందుగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి చిన్నపిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో లబ్దిదారులు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలకు, అభివృద్ధి పనులకు సమ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సమస్యలు లేని సుందర పట్టణంగా పాల్వంచను తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో 5వ వార్షికోత్సవ పూజలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 5వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఆదివారం సాయిబాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు బాబావారికి కగడ హారతి, 7 గంటల నుండి స్వామివారికి విశేష పంచామృత అభిషేకాలు, మధ్యాహ్నం 12 గంటల మధ్యాహ్న హారతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకురాలు గుడ్ల త్రివేణి, విరేందర్ రెడ్డి, నాగలక్ష్మీ, స్వప్న ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో అనేక మంది భక్తులు పాల్గొని, బాబా వారిని దర్శించుకుని, బాబావారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# రాజీవ్‌గాంధీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## -బ్యాటింగ్ చేసి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య సేన ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 3వ అంతర్‌రాష్ట్ర క్రికెట్ పోటీలు స్థానిక జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మైదానంలోని క్రికెట్ పిచ్‌పై బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ .. భారతదేశ ప్రధాని రాజీవ్‌గాంధీ పేరు మీదుగా టోర్నమెంట్ ఏజెన్సీలో మూడేళ్ళుగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. రాజీవ్ ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. ఇటువంటి క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు అడబాల వెంకటేశ్వరరావు, వసంతాల రాజేశ్వరి, నిర్వహకులు పొలమూరి బసవరాజు, తెల్లం నరేష్, కాపుల శ్రీను (ఏసు), అలీం, వరుణ్, మణి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం సీఎస్కే, మిషన్ 11 (ములకలపల్లి) జట్ల మధ్య ఉదయం ప్రారంభోత్సవ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 58 పరుగులు చేశారు. ములకలపల్లి జట్టు 5 వికెట్ల నష్టానికి 59 పరుగుల చేసి విజయం సాధించారు. ప్రసాద్ 25, నరసింహారావు 14 పరుగులు చేశారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్‌లో యూబీ రోడ్డు 11, డీ 11 జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో యూబీ రోడ్డు 11 జట్టు 5 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేశారు. చోటు 14, గౌస్ 13 పరుగులు చేశారు. డీ 11 జట్టు 66 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు.

## భద్రాద్రి దేవస్థానంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు రామయ్యను దర్శించుకునేందుకు ఎండలను సైతం లెక్క చేయకుండా వస్తున్న భక్తుల దాహార్తిని తీర్చేందుకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాగా ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు శ్రీస్వామి వారి దర్శనానికై పోటెత్తడంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## రసవత్తరంగా సాగిన బెంచ్ ప్రెస్ పోటీలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు నందు గిరిజన అభ్యుదయ భవన్‌లో సిటిస్టైల్ జిమ్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల స్థాయి బ్రెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ -2024 పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ .. క్రీడలు ఒత్తిడితో పాటు శారీరక ధృఢత్వాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా సీటీ స్టైల్ జిమ్ కోచ్ గొంగిడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ .. ప్రతిభ చూపిన క్రీడాకారులు మరిన్ని విజయాలను అధిరోహించాలని, పాల్గొన్న మిగతా క్రీడాకారులు నిరుత్సాహం చెందకుండా మరింత శిక్షణ తీసుకొని రాను రాను బెంచ్ ప్రెస్ పోటీల్లో తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు, అసోసియేషన్ సభ్యులు పథకాలతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.సురేష్‌కుమార్, డా.కృష్ణప్రసాద్, పట్టణ ప్రముఖులు దేశప్ప, భూపతిరావు, బీఆర్ఎస్ నాయకుడు అకోజు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం ప్రభాతవార్త:*



2024-25 విద్యా సంవత్సరానికి గాను అశ్వాపురం మండలం లోని మిట్టగూడెం గ్రామంలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల మణుగూరులో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు జరుగు ప్రవేశ పరీక్షలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవలసిందిగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల డిగ్రీ సెట్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష నిమిత్తం ఈనెల 2వ తేదీ నుండి ఏప్రిల్ 12వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 28న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలుపుతూ మరిన్ని వివరాలకు ఆన్లైన్ వెబ్సైట్‌ను సందర్శించవలసిందిగా ఆయన కోరారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామస్వామి వారి దేవస్థానం సమీపంలో గల అహోబిలమఠం ప్రాంగణంలో శ్రీనృసింహా సేవా వాహిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12 గంటల నిర్విరామ సాంస్కృతిక నృత్యాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి వచ్చిన 108 మంది నృత్య కళాకారులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తెలుగు బుల్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కొరకు ఏర్పాటు చేసిన ఈ నృత్య నీరాజనం కార్యక్రమం భక్తి పారవశ్యాన్ని నింపింది. ఆదివారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 12 గంటల పాటు నిర్విరామంగా కళాకారులు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ యూనియన్ మెంబర్ టీవీ అశోక్, ఏఎన్ఎస్ 24 టీవీ ఎండి అనుమాండ్ల నాగరాజు, ప్రముఖ రచయిత్రి వనపర్తి పద్మావతి, సింగర్ పోకల శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ప్రతిభ చూపిన కళాకారులకు డా.కృష్ణచైతన్య స్వామి ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.

## సమన్వయంతో బ్రహ్మంగారి గుడిని అభివృద్ధి చేసుకుందాం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణం విశ్వబ్రాహ్మణ సంఘం పాలకమండలి సమావేశం ఆదివారం స్థానిక ఇండస్ట్రీరియల్ ఏరియాలోని అనుగోజు నరసింహాచారి కాంప్లెక్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా సంఘ పట్టణ అధ్యక్షుడు అనుగోజు నరసింహాచారి మాట్లాడుతూ .. గోల్డ్‌స్మిత్ కాలనీలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దామని, దేవస్థానం పరిసరాల్లో ఉన్న స్వామి వారి భక్తుల అభిప్రాయాలు కూడా సేకరించి తదుపరి చర్యలు తక్షణమే చేపట్టి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా ఇంత వరకు జరిగిన జమఖర్చుల వివరాలు అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు ఈ నూతన విశ్వబ్రాహ్మణ సంఘం పాలకమండలి వారికి అప్పగించాలని నిర్ణయించారు. వెంటనే సభ్యులు దూపదీప నైవేద్యాల కోసం గుడి పురోహితులు నివాసం కోసం విరాళాలు అందజేశారు.



## 10వ తరగతి విద్యార్థులు ఏ గ్రేడ్‌లో పాస్ అయ్యేలా హెచ్‌ఎంలు కృషి చేయాలి

*భద్రాచలం ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను పబ్లిక్ పరీక్షలు రాస్తున్నానని, మనసు దృకృథంతో పరీక్షలు బాగా రాసి, ఏ గ్రేడ్‌లో పాస్ అయ్యేలా హెచ్‌ఎంలు కృషి చేయాలని, పదవ తరగతి పరీక్షల స్టేట్ స్పెషల్ ఆఫీసర్ ట్రైకర్ జీఎం అయినా శంకర్‌రావు సంబంధిత హెచ్‌ఎంలకు ఆదేశించారు. శనివారం రాత్రి దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలు, రికార్డులను పరిశీలనించిన అనంతరం మాట్లాడుతూ.. పదవ తరగతి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నడుస్తున్నందున పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారంతో పాటు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అలాగే పిల్లల యొక్క మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్నందున పరీక్షలు అంటే భయం లేకుండా చూడవలసిన బాధ్య సంబంధిత హెచ్‌ఎంలు, సబ్జెక్ట్ టీచర్లపై ఉందని ఆయన అన్నారు. ఇప్పటివరకు స్టడీ పట్ల, ఏ సబ్జెక్టులలో పిల్లలు వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు బాగా రాసే విధంగా సంబంధిత సబ్జెక్టు టీచర్లు శ్రద్ధ చూపాలని, పదవ తరగతి విద్యార్థులకు వేరే తరగతుల పిల్లలతో కాకుండా వారిని సపరేట్‌గా ప్రత్యేక గదులలో ఉంచి చదువు ఆటంకం కలగకుండా చూడాలని, మెనూ విషయంలో మాత్రం అశ్రద్ధ చూపకుండా ప్రతిరోజు పుష్టికరమైన ఆహారం అందించాలని ఆయన వార్డెన్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటిడిఓ నరసింహారావు, హెచ్‌ఎం మోతిరం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మక్క సారక్క దుర్గమ్మ అమ్మవారి జాతర

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*


మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో దేవరబాల కొండపర్తి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క దుర్గమ్మ అమ్మవారి జాతర ఆదివారం ముగిసింది. గత రెండు రోజుల నుండి అమ్మవార్ల జాతర గంగాసినాను అగ్నిగుండం నిర్వహించుకుని ఆదివారం పట్నం భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఈ జాతరకు భారీ సంఖ్యలో హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ప్రకాశరావు ఆశయాలను కొనసాగిద్దాం: పోటు



*బోనకల్, మార్చి 03, ప్రభాతవార్త*

పేద ప్రజల అభ్యున్నతి కోసం బడుగు, బలహీన వర్గాల బాగు కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన తూము ప్రకాశరావు ధన్యజీవి అని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పిటల్స్ నూతన బిల్డింగ్‌ను ప్రారంభించారు. దీంతో పాటు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి. షుగర్, కంటి శిబిరం విజయవంతంగా 42కు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర తాలూకాలో కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం చేయడంలో తూము ప్రకాశరావు కృషి ఎనలేనిదన్నారు. కలకోట, రాయన్నపేట దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు కలకోట చేపల సొసైటీ దళితులకు చెందేలా పోరాటం చేసి ఆ పోరాటంలో సఫలీకృతమయ్యారని అన్నారు. బంజరభూములను పేదలకు దక్కేలా భూపోరాటం చేశారన్నారు. ప్రకాశరావు మరణించి నేటికి 41 సంవత్సరాలు అవుతున్నా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నేటికి చిరస్మరణీయుడిగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆయన కుటుంబీకులు, సిపిఐ మండల సమితి కొనసాగించడం అభినందనీయమన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నారాయణపురం సహకార సంఘం అధ్యక్షులు బత్తినేని నాగప్రసాదరావు, వారి సతీమణి బత్తినేని నీరజలు మాట్లాడుతూ బిపి, షుగర్ వ్యాధులతో బాధ పడుతున్న వారు వైద్యం కోసం ఖమ్మం ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉందని, వీరికి నెలకు వేల రూపాయల ఖర్చు అవుతుందన్నారు. పేదలకు వైద్య సేవలు అందిచాలనే ఉద్దేశంతో బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపులు రూపొందించి ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలు ఈ క్యాంపును సద్వినియోగించుకోవాలన్నారు. ప్రముఖ వైదులు పారుపల్లి గోర్కి తనయులు ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు పారుపల్లి నిశాంత్ మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మన అలవాట్లు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయన్నారు. పిల్లలు మొదలు యువత మధ్య వయస్సు వారిపై వివిధ రూపాల్లో ప్రభావాన్ని చూపిస్తున్నాయన్నారు. మిగతా శరీర అవయాల మాదిరిగానే ఎముకలు, కీళ్లు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకున్నాయన్నారు. వయస్సు పెరిగే కొద్ది శరీరంలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయని, చిన్న ప్రమాదాలకే ఎముకలు విరగడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరానికోకసారి వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యులను సంప్రదించడం వల్ల చాలా అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చన్నారు. ఈ వైద్య క్యాంపులో మేఘశ్రీ హాస్పిటల్ ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డి.సాయికుమార్, బిపి, షుగర్ వైద్య సేవలు అందించగా ఎన్వీరావు డెంటల్ మల్టీ స్పెషాలిటీ ప్రముఖ దంత వైద్య నిపుణులు జంగా నిఖిల్ కుమార్, నోటిలో పండ్లు, మచ్చలు, క్యాన్సర్ నిర్ధారణ వైద్య నిపుణులు వైద్యులు నల్లమల్ల శిల్పలు వైద్య సేవలు అందించారు. నేత్ర హైకేర్ వైరా శ్రీకాంత్ కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి అతి తక్కువ ధరలకే కళ్లజోళ్లను అందజేశారు. ఈ క్యాంపును నిర్వాహకులు, ఆర్ఎంపిడబ్ల్యుఎ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, యంగల గిరిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బండారుపల్లి వెంకయ్య, ప్రకాశరావు సతీమణి తూము సుశీలమ్మ, ఆయన సోదరి బండారుపల్లి జానకి, సెపేట జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, ఏలూరి పూర్ణచంద్, ఏలూరి కృష్ణ ప్రసాద్, దారగాని కృష్ణ, బిళ్ల విశ్వనాథం, ప్రముఖ ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు మండల ప్రముఖులు పాల్గొన్నారు.




## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రమేష్

*మధిరరూరల్, మార్చి 3, ప్రభాతవార్త:*

మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన బుర్రి రమేష్ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన రమేష్ ఎంఎస్సీ బీఈడీ పూర్తి చేసి ప్రస్తుతం కుంచపర్తి ప్రభుత్వ పాఠశాలలో గెస్ట్ టీచర్‌గా పనిచేస్తున్నాడు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షలకు రమేష్ హాజరై ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించాడు. పీజీటీ, టీజీటీ, జేఎల్ ఉద్యోగాలను సాధించారు. గురుకుల పాఠశాలలో చదివి అదే గురుకుల కళాశాలలో లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాడు. మూడు ఉద్యోగాలు సాధించిన బుర్రి రమేష్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఓయూ జేఏసీ చైర్మన్ లోకేష్‌యాదవ్ అభినందించారు.

## పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం



*ఎర్రుపాలెం, మార్చి 3, ప్రభాతవార్త:*

మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైందని వైద్యాధికారి డాక్టర్ వీరబాబు తెలిపారు. పల్స్‌పోలియో కార్యక్రమన్ని జిల్లా వైద్యశాఖాధికారి వరికూటి సుబ్బారావు పరిశీలించారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో చిన్నారులకు ఎంపీపీ దేవరకొండ శిరీష, జడీనపటీసీ శీలం కవిత పోలియో చుక్కలు వేశారు. మండలంలో మొత్తం 3539మంది పిల్లలకుగానూ 3374మంది 95.3శాతం పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శశిపూర్ణ, వైద్య సిబ్బంది కాంతమ్మ, సదాశివరావు, రాణి పాల్గొన్నారు.

## డీసీసీబీ బలోపేతానికి కృషిచేస్తా-చైర్మన్

*మధిరరూరల్, మార్చి 3, ప్రభాతవార్త:*



డీసీసీబీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఉమ్మడి ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మధిరలోని రిక్రియేషన్ క్లబ్‌లో జరిగిన సన్మాన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తానని, డీసీసీబీని మరింత అభివృద్ధి చేసి మధిరకు మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దొండపాటి వెంకటేశ్వరరావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి మువ్వా కోటేశ్వరరావు, కౌన్సిలర్ కట్టా గాంధీ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



*మధిరరూరల్, మార్చి 3, ప్రభాతవార్త:*

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని చిలుకూరు గ్రామ కాంగ్రెస్ నాయకుడు నిడమానూరి వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 0-5సంవత్సరాల్లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని ఆదిశగా అవగాహన కల్పించాలని కోరారు.

## ఏజెన్సీ చట్టాల అమలుకై ఉద్యమించాలి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

ఏజెన్సీలో ఆదివాసీల కోసం ప్రభుత్వాలు చేసిన చట్టాల అమలుకై ఉద్యమించాలని ఏఎస్‌పి, ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సొంది మల్లు దొర, రేసు ఆదినారాయణ మూర్తులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ పరిధిలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కొర్సం రామచంద్రయ్య అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఏజెన్సీలో చట్టాలు అమలుకై ప్రతి ఆదివాసీ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేసు గణేష్, తామ వెంకటేశ్వర్లు, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం




*మధిరరూరల్, మార్చి 3, ప్రభాతవార్త:*

మధిర మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. చిన్నారులకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక




లత, ఎంపీపీ మెండెం లలిత పోలియో చుక్కలు వేశారు. అలాగే మధిరలోని పలు పల్స్‌పోలియో కేంద్రాలను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఎవరైనా మిగిలిపోతే రేపు, ఎల్లుండి గ్రామాల్లోని ప్రతి ఇంటిని విజిట్ చేసి పల్స్‌పోలియో చుక్కలు వేయాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాటూరుపేట, దెందుకూరు వైద్యాధికారులు డాక్టర్ హెచ్.వీరబాబు, డాక్టర్ పృథ్వీ, హెల్త్ సూపర్‌వైజర్ భాస్కర్‌రావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

*మధిరరూరల్, మార్చి 3, ప్రభాతవార్త:*



బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత హెచ్చరించారు. ఆదివారం హెచ్‌గ్యాస్ గోడౌన్ నుంచి ఇల్లెందులపాడు వెళ్లే రోడ్డులో అలాగే మార్కెట్‌యార్డు నుంచి రాయపట్నం వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు వెంట వేసిన చెత్త తొలగింపును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల వెంట చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు చెత్తను వీధుల్లోకి వచ్చిన చెత్త ట్రాక్టర్లలో వేయాలని సూచించారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన సీఐ మధు



*మధిరరూరల్, మార్చి 3, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రొంపిమళ్ల గ్రామంలోగల గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం మధిర సీఐ డి.మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్ఐ బి.లక్ష్మీభార్గవి, పంచాయతీరాజ్ ఏఈ ద్రీప్, దేవాలయ చైర్మన్ గూడూరు సత్యనారాయణరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మదార్‌సాహెబ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ పరిశీలన

*బోనకల్, ప్రభాతవార్త*



తహసీల్దార్ కార్యాలయాన్ని ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్ ఆదివారం పరిశీలించారు. ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిశీలించారు. ఏఈఓ, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో దరఖాస్తుదారుల భూమి వివరాలు సేకరించాలని సూచించారు. ఫీల్డులో చేయాల్సిన వివరాల సేకరణపై పలు సూచనలు అందించారు.

## పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దాం: ఎంపీపీ



*చంద్రుగొండ, మార్చి 3 - ప్రభాతవార్త:*
పోలియో రహిత సమాజం కోసం మనమంతా కృషి చేయాలని ఎంపీపీ బానోత్ పార్వతి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. రెండు చుక్కలు నిండు జీవితానికి చాలాన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల్ని ఖచ్చితంగా వేయించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం 3,4,5 తేదీల్లో మూడు రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రరమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తనూజ, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీవో



*చుంచుపల్లి, మార్చి 3 - ప్రభాతవార్త:*
మండలంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని చుంచుపల్లి ఎంపీవో గుంటి సత్యనారాయణ పరిశీలించారు. గౌతంపూర్, రుద్రంపూర్, త్రీ ఇంక్లైన్ పంచాయతీల్లో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి భావితరాల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చెన్నకేశవ, జ్యోతి, విజయలక్ష్మీ, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన ఎంపీపీ



*చుంచుపల్లి, మార్చి 3 - ప్రభాతవార్త:*
పోలియో రహిత దేశం దిశగా అందరూ సహకరించాలని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ బదావత్ శాంతి అన్నారు. మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో ఉన్న సబ్ సెంటర్‌ను సందర్శించి పోలియో చుక్కలు వేశారు. ఎంపీటీసీ ఆర్తీ మక్కడ్, పెనగడప వైద్యురాలు నేహా అమ్రిన్, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రాణి, జ్యోతిరాణి, పాల్గొన్నారు.

## జూలూరుపాడులో పల్స్‌పోలియో విజయవంతం

*జూలూరుపాడు, మార్చి 3 - ప్రభాతవార్త:*



మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ రాకేష్ ప్రారంభించారు. మండల వ్యాప్తంగా మొత్తం 3512 మంది పిల్లలకు లక్ష్యం కాగా 3410 మందికి చుక్కలు వేశారు. 96.10 శాతం నమోదైంది. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ... చుక్కలు వేసే కార్యక్రమానికి 26 బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం ఇంటింటికీ తిరిగి చుక్కలు వేయించని పిల్లలకు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజ, ఫార్మాసిస్టు సౌమ్య, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం సుశీల, ఆశాలు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలతో పేదలను భయాందోళనకు గురిచేయొద్దు



*కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:*
చోటామోటా నాయకులు అసత్య ప్రచారంతో ఇంటి స్థలానికి అర్హత సాధించిన నిరుపేద లబ్దిదారులు అధైర్యపడవద్దని, అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ కౌనినసలర్లు, నాయకుల బృందం స్పష్టం చేసింది. ఆదివారం పట్టణ పేదలకు పాతకొత్తగూడెంలో కేటాయించిన ఇంటి స్థలాలను ప్రతినిధి బృందం సందర్శించింది. ఇంటి స్థలాలు కేటాయించడం ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారని, కొందరు అసత్య ప్రచారం చేస్తూ రాజకీయ లబ్దిపొందేందుకు కుట్ర చేస్తున్నారని, ఇది అవాస్తవమని అన్నారు. పట్టణ పేదలకు ఇంటి స్థలాలకు అనాదిగా పోరాడుతుంది, పోరాడేది కేవలం సీపీఐ పార్టీయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారి ప్రసాద్, పుట్టి భాగ్యలక్ష్మీ, కొమరయ్యలు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాటం మోడీ పాలనకు చరమగీతం: వెంకట్



*కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:*
గత నెల 13వ తేదీ నుంచి ఢిల్లీ సరిహద్దుల్లో హర్యానా, పంజాబ్ రైతాంగం చేస్తున్న పోరాటం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలనకు చరమగీతం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చెరమగీతం పాడటం తథ్యమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్ అన్నారు. జిల్లా కేంద్ర స్టడీ సర్కిల్‌లో జరిగిన సమావేశంలో హర్యానా, పంజాబ్ రైతాంగ పోరాటాన్ని వివరిస్తూ 2022లో 379 రోజుల పాటు ఢిల్లీ సరిహద్దుల్లో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో జరిగిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం వీరోచిత పోరాటాన్ని సాగించారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం తర్వాత దేశంలో సుధీర్ఘకాలం జరిగిన పోరాటం రైతాంగ పోరాటమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, నాయకులు వీరన్న, లక్ష్మీ, ఊపేష్‌లు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపీపీ సోనా

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 3 - ప్రభాతవార్త:*



మండలంలోని రేగళ్ల పెద్దతండా ఆశ్రమ పాఠశాలలో పోలియో చుక్కల కేంద్రంలో ఎంపీపీ బూక్యా సోనా పోలియో చుక్కలు వేశారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని అన్నారు. పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు స్వప్న, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## రాజేష్‌ను అభినందించిన కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:*



పట్టణానికి చెందిన యువ గజల్ కవి చిత్రకారుడు రాజేష్ తాను వేసిన చిత్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా రాజేష్‌ను అభినందించారు. గతంలో ఉన్న కలెక్టర్ అనుదీప్ చిత్రాన్ని వేసి కలెక్టర్‌కి ఆ చిత్రాన్ని బహుకరించిన సమయంలో పలువురి మన్ననలు పొందారన్నారు.




## బీసీల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం



*కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:*
అణగారిన బీసీ వర్గాల అభివృద్ధి కేవలం బీజేపీ తోటి సాధ్యమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఓబీసీ సామాజిక సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పల్గొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని, ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పతకం ద్వారా కులవృత్తులు చేసుకునే వారికి ఆర్థికత ఓడ్పాటు అందించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో లక్షల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ఓబీసీ కమీషన్‌కు చట్టబద్దత కల్పించడం, క్యాబినేట్‌లో 27 మంది ఓబీసీలను మంత్రులగా అవకాశం కల్పించాలని, ఓబీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తూ బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారం రమేష్, క్రాంతి కుమార్, చింతలచెర్వు శ్రీనివాసరావు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, సాయిరాం, కృష్ణ, లక్ష్మణచారీ, కేశగాని శ్రీనివాస్‌గౌడ్, గొడుగు శ్రీధర్, రేపాక రమేష్, గంధం నాగేంద్ర ప్రసాద్, వెలిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ నియోజకవర్గస్థాయి జనరల్‌బాడీ సమావేశానికి తరలిరావాలి

*కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:*



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ అనుసరించే రాజకీయ విధానాలపై నిర్ణయం తీసుకునే ఎజెండా అంశంపై సోమవారం ఖమ్మం నగరంలో ఎంబీ గార్డెన్స్‌లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... మతతత్వ కార్పోరేట్ బీజేపీని గద్దెదింపే లక్ష్యంతో సీపీఐ కార్యాచరణకు పూనుకుందని అన్నారు. ఈ సమావేశానికి జాతీయ కార్యదర్శి కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, చాడ వెంకటరెడినడ, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, అయోధ్య, దండి సురేష్‌లు పాల్గొంటారని అన్నారు.

## త్రివేణిలో ఘనంగా ఫన్‌ఫెస్ట్ వేడుకలు



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 3 - ప్రభాతవార్త:*
స్థానిక లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో 30వ ఫన్‌ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారీ, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరచారీ మాట్లాడుతూ... పిల్లలకు చదువులతో పాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా బాగుందని అన్నారు. అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... విద్యార్థులు ఎదిగే వయసులో చాలా జాగ్రత్తతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి వీరేంద్రచౌదరి, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్‌లు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి: కొత్వాల



పాల్వంచ రూరల్, మార్చి 3 - ప్రభాతవార్త: సమాజంలో యువత దుర్వ్యసనాలను దూరం పెట్టి క్రీడలపై దృష్టి సారించాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేట గ్రామంలో నారాయణరావుపేట ప్రీమియర్ లీగ్ 2024, టీపీఎస్ మెమోరియల్ కప్ పేరుతో నిర్వహిస్తున్న పోటీలు మేకా త్యాగరాజు, కొల్లు వెంకటేశ్వర్‌రెడ్డి, దేవరకొండ సురేష్, రేగులగడ్డ చంద్రశేఖర్, యర్రపోతు పుల్లమ్మ, కొల్లు వెంకటరెడ్డిల జ్ఞాపకార్థం నిర్వహించారు. మూడు మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ పోటీలను సంతోషకుమార్, అఖిల్, వంశీల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గండు భరత్‌లు పాల్గొన్నారు.

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సంతృప్తినిచ్చింది-ఎమ్మెల్యే జారె





ములకలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త : గతంలో నిరుపేదలు కరెంటు బిల్లు కట్టాలంటే ఎన్నో అవస్థలు పడేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీల్లో గృహజ్యోతితో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందించడం సంతృప్తినిచ్చిందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జగన్నాధపురంలో గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా జీరో బిల్లు తీసి లబ్దిదారునికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తుందని, ఇచ్చిన మాటప్రకారం ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగు అమలుచేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### పాలకుర్తికి ఎమ్మెల్యే పరామర్శ.....

మండల పరిధిలోని పొగళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం గత కొన్ని రోజులుగా టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

## ఘనంగా కోటమైసమ్మ ఆలయ వార్షికోత్సవం




జూలూరుపాడు, మార్చి 3 - ప్రభాతవార్త: మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో వేంచేసిన కోటమైసమ్మ తల్లి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకాలు హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో రోకటి సురేష్ దంపతులు అప్పికట్ల లెనిన్, వందనపు ఎల్లారావు, యాస ప్రసాద్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. వార్షికోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో



లక్ష్మీదేవిపల్లి, మార్చి 3 - ప్రభాతవార్త: ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో కనకదుర్గ, ఇండియా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మహ్మద్ ఖాసీం, లోగాని శ్రీనివాస్, జ్యోతిరాణి, గుండపనేని సతీష్, ఏఎన్ఎం లక్ష్మీ,ఆశావర్కర్ యశోద,అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, దేవి పాల్గొన్నారు.

## 'పది'కి మరో ప్రత్యేక తరగతులు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 3 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు కొందరు తమ ఇళ్లల్లో ఉండి చదువుకునేందుకు సరైన వసతి సౌకర్యాలు లేనందున తల్లిదండ్రుల కోరిక మేరకు హెచ్ఎం డాక్టర్ ప్రభుదయాళ్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రీఫైనల్ పరీక్షల్లో రోజువారి సబ్జెక్టును రివిజన్ చేస్తూ దగ్గరుండి చదివిస్తున్నారు. ఈ ప్రత్యేక తరగతులను హెచ్ఎంతో పాటు సహ ఉపాధ్యాయులు భరత్, శంకర్, నరేష్‌లు పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రత్యేక సదుపాయం కల్పించినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తగూడెం రీజియన్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి



కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున సీఎండీకి విజ్ఞప్తి చేస్తూ కొత్తగూడెం రీజియన్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆఫీస్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా సంఘం ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఇంతకుముందు మందమర్రి ఏరియాలో ఏర్పాటు చేసినందుకు, రామగుండం రీజియన్‌లో ఏర్పాటు చేయబోతున్నందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం, సీఎండీ బలరాంలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిమ్మిడి మల్లేష్, ఊట్ల గణేష్, మీసాల శ్రీహరి, కేడం మనీష్ విక్టర్, నర్సింగరావు, బుర్గుల రామారావు, మొగిలిపాక రవిలు పాల్గొన్నారు.






## పోలియో మహమ్మారిని పారద్రోలడం సామాజిక బాధ్యత: కొత్వాల



పాల్వంచ రూరల్, మార్చి 3 - ప్రభాతవార్త: చిన్న పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలియో మహమ్మారిని పారద్రోలడం ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత అని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాల్వంచ మండలంలోని జగన్నాథపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మడివి సరస్వతి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, సీడీపీవో కనకదుర్గ, పీహెచ్‌సీ డాక్టర్ జి.రాజు, సూపర్‌వైజర్లు క్రిష్టయ్య, దేవమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీనిధి, ఏఎన్ఎం వసంతకుమారి, జహీరున్నీసా బేగం, కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, మాజీ జెడ్పీటీసీ నందా నాయక్, గంధం నర్సింహారావు, గండు భరత్‌లు పాల్గొన్నారు.

## కిన్నెరసాని క్రీడా పాఠశాలలో క్రీడల పాఠశాలల ఎంపికలు





పాల్వంచ రూరల్, మార్చి 3 - ప్రభాతవార్త: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం, డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆదేశాల మేరకు ఆదివారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల పాల్వంచలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... క్రీడలాధికారి, బొల్లి గోపాలరావును సహాయ క్రీడల అధికారిగా కొమరం వెంకటనారాయణలు మాట్లాడుతూ... ఈ నెల 5,6 తేదీల్లో మంగళవారం, బుధవారాల్లో ఎంపికలు నిర్వహించడతాయని, సంబంధిత ప్రాథమిక పాఠశాలల్లో హెచ్ఎంలు విద్యార్థులను తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. మరింత సమాచారం కోసం 9912362053, 7995694371, 9603886991 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తరలిన నాయకులు



పాల్వంచ అర్బన్, మార్చి 3 - ప్రభాతవార్త: సీపీఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరీ ఇన్షియేటివ్, పీసీసీ సీపీఐ ఎంఎల్ మూడు విప్లవ పార్టీలు ఏకమైన సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు పాల్వంచ పట్టణం నుంచి, గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు. నిమ్మల రాంబాబు, పూనెం రమేష్, రాయభారపు వెంకటేశ్వర్లు, గోనెల రమేష్, వేలుపల రమేష్, పగడిపల్లి సంజీవరావు, రామారావు, నీలం భాస్కర్, కే.భాస్కర్, వగ్గేల పద్మ, రాయభారపు కరుణ, గోనెల రేణుక, తాటి రాధా, కోరం కమల ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు ఏర్పాటు

**- ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 3 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు రావడం చాలా సంతోషంగా ఉందని, అధ్యాపకుల కోరిక మేరకు ప్రభుత్వం, ఇంటర్‌బోర్డు ఈ నిర్ణయం చేయడం చాలా మంచి నిర్ణయం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఈ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపును విజయవంతం చేయడానికి అధ్యాపకులు అందరూ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ 475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచనారాణి, కళాశాల కరస్పాండెంట్ నికోలస్, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ అసోసియేషన్ నాయకులు శేషుబాబు, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జాస్తి రమేష్, పాలిటెక్నిక్ లెక్చరరస అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయభాస్కర్, గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా నాయకుడు విజయకుమార్, షాహినా సుల్తానా, నందికొండ వెంకన్న, జాన్, కౌన్సిలర్లు రవీంద్రబాబు, లక్ష్మీనారాయణ, బండి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ రూరల్, మార్చి 3 - ప్రభాతవార్త:**

జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకన్నారు. ఆలయ ఈవో, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ సీటు ఆదివాసీలకే కేటాయించాలి

**-లేనిపక్షంలో ఉద్యమ బాటకు సంసిద్ధం**

**-ఆదివాసీ సంఘాల జేఏసీ**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలంలో ఆదివారం సుందరయ్య కాలనీలో జాతీయ ఆదివాసీ - అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జాతీయ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర, పలు సంఘాల ఆదివాసీ జేఏసీ నాయకులు, వక్తలు మాట్లాడుతూ .. మహబూబాబాద్ పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుండి వలస వచ్చిన లంబాడీలకే ప్రాధాన్యత ఇస్తున్నందన, అసలైన గిరిజనులు, ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని, అన్యాయం చేసిన పార్టీలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని స్పష్టం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్‌లోఒ 12.50లక్షల మందికి గాను ఆదివాసీలు 3.75లక్షల మంది ఉన్నారని లంబాడీలు 2.50 లక్షలు ఉన్నారని, మెజార్టీ ఉన్న ఆదివాసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల అడ్వైజర్ పొడుగు శ్రీనాథ్, తుడుందెబ్బ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం నారాయణదొర, ఆదివాసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణదొర, ఆదివాసీ రాష్ట్ర సీనియర్ నాయకుడు చిచ్చడి శ్రీరాంమూర్తి, సున్నం లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంజా శ్రీను, గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జ నరసింహారావు, గొగ్గల రామకృష్ణ, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు వర్గ శ్రీనివాసరావు, కొమరం సైదులు, ఆదివాసీ నాయకులు సోయం సుక్రాం, మర్మం చిట్టిబాబు, పాల్వంచ వెంకటేశ్వర్లు, సోడె వీరాస్వామి, ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు ముక్తి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి శ్రీస్వామి వారి పట్టువస్త్రాలు, శ్రీస్వామి మెమోంటో, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు

**- ఐదేండ్ల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి**

**- పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ**



**కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:**

పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు ప్రతీ ఒక్క తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు బాధ్యతాయుతంగా పోలియో చుక్కలు వేపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ముమ్మరంగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరో వార్డులో చిన్నారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోలియో చుక్కలు వేశారు. పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటని, ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి కాళ్లు, చేతులు వంకర అవుతాయని, కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోందని, ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుందని తెలిపారు.

# విద్యాశాఖలో 'సైన్స్‌ఫెయిర్' కుంభకోణం

**- రూ.2 లక్షల వరకు స్వాహా చేసేందుకు పన్నాగం**

**- సొమ్ము ఒకరు పెడితే... మరొకరు బిల్లు పెట్టారు...**

**- డబ్బులు దొబ్బేందుకు 'రాజు'గారి ప్లాన్...**

**- ఏం చేయకుండానే రూ.80 వేలు ఎలా ఖర్చు అయింది.?**

**- అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 3 - ప్రభాతవార్త:**

"అన్ని శాఖల్లో అవినీతి, అక్రమాలు జరుగుతాయి... కొంతలో కొంతైనా డబ్బులు కూడబెట్టుకునేందుకు అధికారులు చూస్తారనే విషయం అందరికీ తెలిసిందే... అయితే విద్యాశాఖలో కూడా కాసులు వస్తాయని ఈ అధికారి నిరూపిస్తున్నారు..." విద్యార్థులకు మౌలిక వసతులు, కావాల్సిన ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం తరపున మంజూరైన డబ్బుల్లో తన చేతివాటం మూలంగా ఎలాంటి ఖర్చులు చేయకపోయినా కానీ లేనిపోని బిల్లులు పెట్టి వేలకు వేలు దోచుకుంటూనే... తాజాగా వేల రూపాయలు సరిపోవడం లేదని అనుకున్నారో ఏమో కానీ... 'రాజు'గారు మాత్రం లక్షలకే ఎసరు పెట్టారు. ఏకంగా సుమారు రూ.2 లక్షల వరకు డబ్బులు కాజేసేందుకు భారీ ప్లాన్ వేశారని పలువురు ఉపాధ్యాయులు చెప్పకనే చెప్తున్నారు.




ప్రతీ సంవత్సరం జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే దీనికి కర్త, కర్మ, క్రియగా ఉన్న అధికారి ఈ ఏడాది పాల్వంచ కేంద్రంగా జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పెట్టేందుకు నిర్ణయించుకున్నారు. అదే విషయాన్ని కలెక్టర్‌కు తెలిపారు. అందుకు అయ్యే ఖర్చు వివరాలను కూడా తెలిపారు. అయితే విద్యాశాఖపై ఉన్న అభిమానంతో కలెక్టర్ రూ.5 లక్షలు విడుదల చేశారు. సైన్స్ ఫెయిర్ ఆఫ్‌లైన్‌లో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుండగా కరోనా థర్డ్‌వేవ్ కారణంతో ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహించాలని ప్రభుత్వ అధికారులు ఆదేశించారు. దీనివల్ల సదరు అధికారికి డబ్బులు రావేమో అనుకొని అసలు జరగని సైన్స్ ఫెయిర్‌కు రూ.80 వేలు ఎలా ఖర్చు పెడతారు... తాము అన్ని పనులు చేసేశాం, ఇప్పుడు ఆన్‌లైన్‌లో అంటే ఎలా అంటూ ఎంత కాదనుకున్నా మాకు రూ.80 వేలు ఖర్చు అయిందని దొంగలెక్కలు చూపిస్తు కలెక్టర్ మంజూరు చేసిన రూ.5 లక్షల్లో రూ.4.20 లక్షలు వాపసు చేసేశారు. అర్థం పర్థం లేని బిల్లులు పెట్టి రూ.80 వేలు దొబ్బేశాడు. అయితే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ సమావేశం పాల్వంచ యర్రగుంట పాఠశాలలో నిర్వహించారు.

**- డబ్బులు దొబ్బేందుకు 'రాజు'గారి ప్లాన్...**

యర్రగుంట పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు, అయ్యే ఖర్చు మొత్తం ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు సంఘం భరించింది. అన్ని ఏర్పాట్లు వారే చేశారు. అందుకు అయిన ఖర్చు కూడా వారే భరించారు. అయితే ఈ కార్యక్రమం తామే చేశామని సదరు అధికారి చెప్పడం మరీ విడ్డూరంగా ఉందంటూ టీచర్లు చెప్పుకుంటున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం, నేషనల్ గ్రీన్ కార్ప్ (ఎన్‌జీసీ) సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించినా కానీ ఖర్చు మొత్తం పూర్వ విద్యార్థుల సంఘమే పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి పూర్తి బాధ్యత కూడా వారే వహించారు. ఈ నేపథ్యంలో సదరు అధికారి తన హయాంలోనే ఇదంతా జరిగిందని చెప్పుకుంటున్నారు. వారు సొమ్ము పెడితే సదరు అధికారి మాత్రం ఇందుకు ఖర్చు అయిందని, దాని తాలూకా బిల్లులు చెల్లించాలంటూ బిల్లు పెట్టడం మరీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నేషనల్ గ్రీన్ కార్ప్ (ఎన్‌జీసీ) సంస్థనే ఈ కార్యక్రమం చేసినట్లు బిల్లులు పెట్టడం ఏంటి.? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి బిల్లులు చూపించి సుమారు లక్ష రూపాయల కంటే ఎక్కువే అయిందని చెప్తూ ఆ డబ్బులు కూడా కాజేసేందుకు చూస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక విభాగం తరపున జిల్లా సైన్స్ ఫెయిర్‌కు రూ.20 వేలు ఇస్తుంది. ఆ డబ్బులను కూడా నొక్కేయాలని ప్లాన్ వేశారు సదరు అధికారి. అయితే పూర్వ విద్యార్థులు ప్రదర్శన పెడితే దాన్ని తామే చేసినట్లు చూపిస్తు ప్రభుత్వానికి బిల్లు పెట్టడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సదరు అధికారి తీరుపట్ల ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మరీ ఇంత దారుణానికి ఒడిగడుతున్న సదరు జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# పోలియో రహిత సమాజం రావాలి

**జిల్లాలో 1.30లక్షల మంది చిన్నారులకు పల్స్‌పోలియోచుక్కలు**

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, మార్చి3, (ప్రభాతవార్త):-** పోలియో రహిత సమాజం కోసం అపుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియోలో కార్యక్రమంలో భాగంగా 0-5ఏండ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలతో తగిన ఏర్పాట్లు చేసినట్లు ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా హెల్త్ సెంటర్లు, అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, లైబ్రరీలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు,ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో చుక్కలు పంపిణీకై జిల్లా వ్యాప్తంగా 1.30లక్షల మంది చిన్నారులు ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గుర్తించడం జరిగిందని వారందరికి పోలియో చుక్కలు అందించేందుకు వైద్య ఆరోగ్య,సంక్షేమ, మున్సిపాలిటి ఇతర శాఖల సిబ్బందిని సమకూర్చడం జరిగిందని తెలిపారు. రెండురోజుల పాటు సిబ్బంది ఇంటింటికి తిరి, ఇంకా ఎవరైనా పోలియో చుక్కలు వేసుకోనివారు ఉంటే గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. మూడురోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైద్యరోగ్యశాఖతో పాటు ఐసిడిఎస్, విద్య,పురపాలక సమన్వయం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.






## సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు యేపూరికి ఘన నివాళి

**కార్పొరేషన్, మార్చి3, (ప్రభాతవార్త):** ఇటీవల మరణించిన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం, రంగాపురంకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ ఏపూరి కృష్ణారావు సంస్మరణ సభ ఆదివారం ఖమ్మం గొరిల్లా పార్క్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సంస్మరణ కార్యక్రమానికి సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులు పాల్గొని ఆయనను స్మరించుకుంటూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు యం. సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్,బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, బండారు రమేష్, ఆర్.ప్రకాష్, పి.రమ్య,తాళ్లపల్లి కృష్ణ,సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శులు రామలింగేశ్వరరావు,శీలం సత్యనారాయణరెడ్డి, కె.నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కత్తుల అమరావతి, కె.దేవేంద్ర, వై.శ్రీనివాసరావు, ఆఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం,పగడాల నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బార్గవి, ప్రముఖ అడ్వకేట్ కొల్లి సత్యనారాయణ తదితరులు కృష్ణారావుకు నివాళులర్పించారు.



# అవయవదానం-అత్యున్నతమైన దానం

**మానవత్వంతో అమరత్వం-మరణానంతర జీవం**

**తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికపండ్ల ఆశోక్**

**కార్పొరేషన్, మార్చి3, (ప్రభాతవార్త):** అన్నిదానాల్లోకెల్లా అవయవదానం అత్యున్నతమైనదని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానంతో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును,దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగపడవచ్చునని, ప్రతి ఒక్కరు అవయవదానానికి ముందుకు రావాలనీ తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశోక్




పరికపండ్ల పిలుపునిచ్చారు. ఆదివారం నాడు సదాశయ ఫౌండేషన్ మరియు తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన ఖమ్మంజిల్లా వైరాకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు లీడర్ కామ్రేడ్ ఏపూరి కృష్ణారావు నేత్రాలు మరియు దేహాన్ని మమత మెడికల్ కాలేజీకి దానం చేయగా వారి సంస్మరణ సభ సదాశయ ఫౌండేషన్ చౌడవరపు లింగమూర్తి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరికపండ్ల ఆశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు,మట్టిలో పాతడం ద్వారా మట్టి పాలు చేయకుండా అవయవదానం చేసి చిరంజీవులుగా మిగిలిపోవాలని తెలిపారు. భారతదేశంలో 12లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక,నేత్రదాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం నేత్ర నేత్రదాన మరియు దేహదాన అభినందన పత్రాలను అతిథుల చేతుల మీదుగా వారి కుటుంబసభ్యులైన కుమారుడు ఏపూరి అజయ్‌కుమార్, కూతురు మాదినేని సరళ, మరియు అల్లుడు మాదినేని రమేష్‌ల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సీనియర్ కమ్యూనిస్టు లీడర్ పగడాల నాగేశ్వరరావు, తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు, సామాజికవేత్త పొన్నం వెంకటేశ్వరరావు, ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఖమ్మం కన్వీనర్ గద్ద వెంకట్రామయ్య, కీర్తి శేషులు ఏపూరి కృష్ణారావు, మనవళ్లు-మనవరాళ్లు రాజవంశీ, ఆదర్శ్, అనూష, గీతలతో పాటు వారి బంధుమిత్రులు, స్థానిక నాయకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పించారు.

## మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్‌కార్యాలయం ప్రారంభం

**-డాక్టర్ కూరపాటి**

**ఖమ్మం, మార్చి3, (ప్రభాతవార్త):**




ఖమ్మంజిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ కలిసి ఒక యూనిట్‌గా ఉండి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్లకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల్లో ఉంటాయన్నారు. డాక్టర్లు, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్‌లతో ఐక్యమత్యంగా కలిసి మెలిసి ఉండాలి అన్నారు. ఈ అసోసియేషన్ మరింత బలోపేతంగా ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుండెపోటు నరేష్, వైస్ ప్రెసిడెంట్ మద్దెల వినయ్‌కుమార్, సెక్రటరీ క్రాంతికుమార్, లక్‌మార్, ట్రెజరర్ వంకాయల నవీన్, శ్రీనివాస్,మోహన్‌రావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు పోలియో కార్యక్రమం

**రఘునాధపాలెం, మార్చి3, (ప్రభాతవార్త):** పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని తొలిరోజు ఆదివారం ముమ్మరంగా పోలియో ఘట్టాన్ని నిర్వహించారు. మండలాన్ని 78బూత్‌లుగా ఏర్పాటు చేసి 96.54 మంది చిన్నారులకు



పోలియో చుక్కలు మందు వేశారు. మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రఘునాథపాలెం మండల వ్యాప్తంగా 37 గ్రామ పంచాయితిల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు పోలియో నివారణ ప్రక్యా ప్రణాళికతో పకడ్బందిగా నిర్వహించారు. మండలంలోని 30,260 నివాసాల్లో నివశిస్తున్న 1,12,580 మందిని గుర్తించి వీరిలో 5ఏండ్లలోపు చిన్నారులకు 10,279 మందికి పోలియో చుక్కలు వినియోగించారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఒక మొబైల్ బూత్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది పల్స్ పోలియో చుక్కల మందును చురుగ్గా నిర్వహించారు. తొలిరోజు పల్స్ పోలియో విజయవంతం కావడంతో మలిరోజు 4వతేది, మరునాడు 5వ తేదికూడా ఇంటింటా సందర్శించి మిగిలిన పిల్లలందరికి పోలియో చుక్కల మందు వేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్**

**కార్పొరేటర్, మార్చి3, (ప్రభాతవార్త):** పోలియో రహిత సమాజం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందులో భాగంగా 5సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ముస్తాఫానగర్ మసీదు కాంప్లెక్స్ శివాలయం సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ నిర్మల, అంగన్‌వాడి టీచర్ ఖాసీమున్, విజయలక్ష్మి, ఉమా, సలీమాబేగం తదితరులు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ జంపాల నాగమణి, ఝాన్సీ లక్ష్మి, ఆయాలు స్థానికులు పెద్దలు పాల్గొన్నారు.

### 51వ డివిజన్‌లో..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని 51వ డివిజన్‌లోని కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం ఆదివారం ప్రారంభించారు.

### 41వ డివిజన్‌లో..

41వ డివిజన్‌లోని అంగన్‌వాడి స్కూల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కర్నాటి పోలియో కేంద్రంలోని పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడి టీచర్ స్వప్న, ఆశావర్కర్ వెంకటరత్నమ్మ, నర్సింగ్ స్టూడెంట్స్ శ్యామల, మానస స్థానికులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**పోలియో చుక్కలు ప్రారంభించిన డిఎంఅండ్‌హెచ్‌వో**

**కార్పొరేషన్, మార్చి3, (ప్రభాతవార్త):-** పోలియో చుక్కల కార్యక్రమాన్ని డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సుబ్బారావు ఆదివారం ప్రారంభించారు. స్థానిక విడిఓస్ కాలనీలోని పాత జిల్లా పంచాయితీ ఆఫీస్‌లో



జిల్లా,వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి.సుబ్బారావు స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల పిల్లలకు పోలియో చ్కులు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రమీల, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సైదులు, స్థానిక నాయకులు మిక్కిలినేని నరేంద్ర, డాక్టర్ కృష్ణచైతన్య, మెప్మా అధికారులు వెంకటేశ్వర్లు, సుజాత, ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.




# విజయవంతంగా పల్స్ పోలియో

*పినపాక, మార్చి 03, ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో నివారణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో భాగంగా మండల వ్యాపంగా ఉదయం ఆరు నుంచే పోలియో చుక్కల కార్యక్రమం ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది. పినపాక ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు దుర్గభవాని పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఎంపిపి గాంధీ చేతుల మీదుగా ప్రారంభించారు. పోలియో కార్యక్రమం ఆరు గంటల వరకు సాగింది. అనంతరం పినపాక ప్రభుత్వ వైద్యులు దుర్గభవాని మాట్లాడుతూ ప్రాథమిక వైద్యశాల పరిధిలో మొత్తం 1411 ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉండగా, 1360 మంది పిల్లలకు పల్స్ పోలియో అందించనట్టు 96.3 శాతం లక్ష్యం పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ రామకృష్ణ, తోగ్గూడెం ఎంపిటిసి చింతపంటి సత్యం, జానంపేట ఎంపిటిసి కాయం శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, పలువురు అధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎం, స్థానిక పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి

**-మణుగూరులో పల్స్ పోలియో ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :*



పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పీహెచ్‌సీ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 0-5 సంవత్సరాల పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలియో రహిత దేశంగా మారడానికి సహకరించాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :*



పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించి డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో డ్రైనేజీల్లోని చెత్తను తొలగించాలని అన్నారు. అవసరమైన చోట డ్రైనేజీల్లో పూడిక తీయాలని లేనిపక్షంలో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎక్కడా చెత్త చెదారం లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను కలిసిన సీఐ అశోక్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ప్రజా భవన్‌లో కలిసి పూల మొక్క అందజేశారు. ఇటీవల నూతనంగా అశ్వాపురం సీఐగా అశోక్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

## ఏజెన్సీలో మరెన్నో సేవలు అందజేయాలి

**-మణుగూరు లయన్స్ క్లబ్ ఫోర్ స్క్వేర్ స్టార్స్ జోన్ సోషల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :*



మారుమూల ఏజెన్సీలో లయన్స్ క్లబ్ మరెన్నో సేవలు అందజేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం పాములేరు పామాయిల్ తోటలో జరిగిన లయన్స్ క్లబ్ ఫోర్ స్క్వేర్ స్టార్స్ జోన్ సోషల్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందజేశారు. తొలుత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానం

**-టీటీడబ్ల్యూఆర్‌డీసీ(బాయ్స్) ప్రన్సిపాల్ స్వప్నకుమారి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 3 :*



మణుగూరు టీటీడబ్ల్యూఆర్‌డీసీ(బాయ్స్) నందు ప్రథమ సంవత్సరంలో చేరేందుకు జరుగు ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రన్సిపాల్ స్వప్నకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల డిగ్రీ సెట్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష నిమిత్తం ఈ నెల 2 తేదీ నుండి ఏప్రిల్ 12 తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 28న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## భర్త మృతిపై..భార్య ఫిర్యాదు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం మండలంలోని సమత్ భట్టుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన పోలెబోయిన సత్యనారాయణ (40) అనుమానస్పద స్థితిలో శనివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి భార్య రమాదేవి ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో తన భర్త మృతి పట్ల తనకు అనమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కరకగూడెం ఎస్సై రాజేందర్ తెలిపారు.

## ఆశ్రమ పాఠశాల తనిఖీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చిరుమళ్ళ గిరిజన సంక్షేమశాఖ బాలుర వసతి గృహంను కరకగూడెం తహసీల్దార్ పి నాగాప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు వసతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటశాలకు వెళ్లి వంటలను పరిశీలించారు. ఆహార ధాన్యాలు, రికార్డులు మరియు పారిశుధ్యం నిర్వాహణను తనిఖీ చేశారు. మెనూ సరిగా పాటించకపోవడం, నాణ్యత లేని సరుకులతో విద్యార్థులకు ఆహారం ఎలా పెడుతున్నారని సంభదిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 220 మంది విద్యార్థులు ఉండవల్సి ఉండగా కేవలం 120 విద్యార్థులు ఉండటంతో మిగతా 100 మంది ఎక్కడని ఆరాతిశారు. మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరై హుస్సేన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**-చీమలమర్రి మురళీకృష్ణ**

*చర్ల ప్రభాతవార్త:*



అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే నాలుగు పథకాలు అమలు చేసిందని, మిగిలిన రెండు గ్యారెంటీలలో కూడా మరి కొద్ది రోజుల్లో అమలు చేస్తారని స్పష్టం చేశారని చీమలమర్రి మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించడం, అందుకు అనగుణంగా విధివిధానాలను తయారు చేయాలని తెలపడం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# పోలియో నిర్మూలనకు అందరం కృషిచేద్దాం: ఎమ్మెల్యే కోరం







ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరం కృషి చేద్దామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి చిన్నపిల్లలను పోలియో నుంచి రక్షించుకుందామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులందరూ తప్పని సరిగా పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలను వేయించాలని పోలియో మహమ్మారి బారిన పడకుండా చిన్నారులను కాపాడుకోవాలని పేర్కొన్నారు. భారత దేశాన్ని పోలియోరహిత దేశంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. పోలియో చుక్కలు వేయించని చిన్నారులేవరైనా ఉంటే వెంటనే వారికి పోలియో చుక్కలు వేయించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతా తీసుకోవాలని తెలిపారు. ఇల్లెందు పరిధిలో మొత్తం పల్స్ పోలియో కార్యక్రమంను దృష్టిలో పెట్టుకుని వైద్యులు 24 బూతులను ఏర్పాటు చేశారని, 0-5 సంవత్సరాలలోపు పిల్లలు మొత్తం 3905గా గుర్తించారని తెలిపారు. ఇవే కాకుండా 2 ట్రాన్సిట్ కేంద్రాలు, ఒక మొబైల్ టీంను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా బస్టాండ్, కరెంట్ ఆఫీస్ వద్ద ప్రయాణికుల పిల్లలకు సైతం పోలియోచుక్కలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం రెండు రూట్‌లు ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను సీహెచ్‌వో, ఎస్‌యూవో, డీపీఎంవో, హెచ్‌ఈలు పర్యవేక్షణలో పాల్గంటారని అన్నారు. ఈ మేరకు వైద్యాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ మొత్తం 3905మంది పిల్లలకుగాను 3835 మంది పిల్లలకు 98.2శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. మిగిలిన పిల్లలను సైతం గుర్తించి ప్రతి ఇంటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేయించని పిల్లలకు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అలీ, మనోహర్, సీహెచ్‌వో స్వర్ణలత, డీపీఎం గన్యా, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్‌కుమార్, సబ్‌యూనిట్ ఆఫీసర్ హరికృష్ణ, రమణ, విజయ, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# భగ్గు మంటున్న బొగ్గుట్ట



**-మార్చి మొదటి వారంలోనే మండుతున్న ఎండలు**
**-ఉక్కపోతతో ప్రజల ఉక్కిరి బిక్కిరి**
**-40డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు**
**-జాగ్రత్తలు పాటించాలంటూ వైద్యుల సూచనలు**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
భానుడు భగ భగ మంటున్నాడు..మండుతున్న ఎండలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు..వేసవి ఆరంభంలోనే సూర్యుడు చుక్కలు చూపిస్తున్నాడు..ఎండల తీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్నారు..ఇప్పుడే పగటి ఉష్ణోగ్రతలు 40డిగ్రీలను తాకుతుండటంతో రానున్న రోజుల్లో రవి తన ప్రతాపాన్ని మరింత చూపనుండటం ఖాయమని తెలుస్తోంది. ఉదయం 7గంటలకే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. నిన్న మొన్నటి వరకు చలితీవ్రతతో అతలాుతలమైన ప్రజలు ఇప్పుడు ఒక్కసారిగా సూర్యప్రతాపంతో తట్టులోలేక ఉక్కపోతతో చల్లదనానికై ఇళ్లకే పరిమిత మవుతున్నారు. వేసవి మరింత ఉగ్రరూపం దాల్చితే ఏసీలీ, కూలర్లు ఏమాత్రం పనిచేసే అవకాశం కూడా లేదని అర్థమవుతుంది. ఈ ఏడాది వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పని సరిగా పాటించాలని సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని చిన్నపిల్లలను, వృద్దులను ఇంటికే పరిమితం చేయాలంటూ పేర్కొంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే తెల్లని దుస్తులు, టోపి ధరించడంతో పాటు ఉదయం 11గంటలలోపు ఇళ్లకు చేరుకోవాలని పేర్కొంటున్నారు. ఇక కూలీలు, బయట పనులు చేసేవారు తప్పని సరిగా తాగునీరు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు జాగ్రత్తలను తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ఇవ్వాలంటూ పలు సంఘాలు డిమాండ్ చేయడం వేసవి తాపమేనని తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో కనీసం ఫ్యాన్‌లు కూడా లేకపోవడంతో చిన్నపిల్లలు ఉక్కపోతతో ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదంటూ వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ నెల 15 నుంచి పాఠశాలలకు సైతం ఒంటి పూటబడులను నిర్వహించాలంటూ ప్రభుత్వం ఆదేశాలను జారీచేసినట్లు సమాచారం. ఏది ఏమైనా ఈ వేసవిలో భానుడు తన ప్రతాపాన్ని చూపించే క్రమంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడంతో పాటు వైద్యుల సలహాలు సూచనలు పాటించాల్సిన అవసరం లేకపోలేదు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :



పల్స్ పోలియో కార్యక్రమాన్నికామేపల్లి మండలం పండితాపురం ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ చిన్నారికి పోలియో చుక్కలు వేసి ఆదివారం ప్రారంభించారు. 5సంవత్సరాల లోపు చిన్నారులందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంపూర్ణ పోలియో నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.తొలిరోజు కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించలేనివారు సోమ,మంగళవారాలలో అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5ఏళ్ళ పిల్లలకు ఇంటింటికి వచ్చి పల్స్ పోలియో కార్యకర్తలు పోలియో చుక్కలు వేస్తారని,ప్రయాణాలలో ఉన్న వాళ్ళు రైల్వే స్టేషన్‌లలో, బస్టాండ్‌లలో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని దానిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, నాగరాజు, బానోత్ అంజలి, ఆశా వర్కర్స్ మంగతాయి, రత్న, ఆరోగ్యం, కమల, బత్తుల మంగమ్మ, గోకర ముత్తమ్మ, కవిత తదతరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో ఇరువురు మహిళలు సాధారణ ప్రసవం

కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:





కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇరువురు మహిళలకు సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన ఆదివారం తెలిపారు. మద్దులపల్లి, ఊటవాగుకు చెందిన మడివి చుక్కమ్మ, ఒడ్డుగూడెంకు చెందిన కె.తేజస్వీలకు సాధారణ ప్రసవం జరిగిందని తెలిపారు.తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వివరించారు.వారికి అవసరమైన వైద్య సేవలతో పాటు ఎంసీహెచ్ కిట్లను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఓ సుధారాణి, పీహెచ్‌ఎన్ కళావతి, స్టాఫ్ నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా ముద్రగడ వంశీ జన్మదిన వేడుకలు



ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త3:
టీఎన్ఎస్ఎఫ్ అద్వర్యంలో టీడీపీ నియోజవర్గ కన్వీనర్, ఆత్మీయుడు, అపద్భాందవుడు ముద్రగడ వంశీ జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణంలోఘనంగా నిర్వహించారు.ఈ సంధ్భరంగ ఆర్థరాత్రి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు.ప్రభుత్వ వైద్యశాలలో రోగులకుపాలు,పండ్లు పంపిణి చేశారు. భవిష్యతులో మరిన్ని పుట్టిన రోజుల జరుపుకోవటంతో పాటు రాజకీయంగ మరితం ఉన్నత శిఖారాలను ఆధిరోహించేలాఅ భగవంతుడు అయనకు ఆయుఆరోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎప్ నాయకులు రమేష్,దాసరి గోపాలకృష్ణ, శ్రీవేద్‌నవీన్ నాగరాజు, కొండల్,రాకేష్, ప్రనయ్, వినీత్, చింటూ,లిఖిల్, సన్నీ,సోను రాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పల్స్ పోలియో విజయవంతం



ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త3:
పట్టణంలోని 24 వార్డులో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది.ఆదివారం నిర్వహించచిన ఈ పల్స్ పోలియోకార్యక్రమాన్ని పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక వార్డు కౌన్సిలర్లు పాల్గొని ప్రారంభించారు.0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఈ రెండుచుక్కల పోలీయో డ్రాప్స్‌ను అందజేసారు.స్థానికంగా ఉన్న యువత సైతం సామాజిక భాధ్యతగ పిల్లలకు పోలియో చూక్కలు వేయించుకోవాలనిప్రచారం చేశారు.ఇదిఇలా ఉండగ 2వ వార్డులో కౌన్సిలర్ కటకం పద్మావతి వారి వార్డులో ప్రారంభించారు.24 ఏరియా అంగన్‌వాడీ కేంద్రంలోటీచర్లు శకుంతల,ఆరుణల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగ ఆశా కార్యకర్తలు సువాళి,విజయ తదితరులు పాల్గొన్నారు.

## పెస్టిసైడ్స్అండ్ ఫెర్టిలైజర్స్ అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త3:



మండల పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ వేల్ఫేర్ నూతన సంఘం అధ్యక్షుడిగా ప్రోద్దురి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యాడు.ఈ సందర్భంగ అయనమాట్లాడుతూ,పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ యజమానులకు వ్యాపార పరంగ, కుటుంబం పరంగ ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన సంఘం నుంచి అన్నివిధాల అదుకుంటామన్నారు. వ్యాపారంలో నష్టాలు తలెత్తిన దాన్ని సంఘంగ బాధ్యత తీసుకోని వారికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఇదిఇలా ఉండగ నాగేశ్వరరావు ఎన్నిక పట్ల ,పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ యజమానులు హర్షం వ్యక్తం చేయటంతో పాటు అయనకు అభినందనలు తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. అశ్వారావుపేటలోని వినాయకపురం, గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది పలు బూత్‌ల



ద్వారా పోలియోచుక్కల కార్యక్రమం నిర్వహించారు. కాగా అశ్వారావుపేటలోని బస్టాండ్ సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పోలియో చుక్కల కార్యక్రమాన్ని చిన్నారికి వేసి ప్రారంభించారు. 0 నుండి ఐదేళ్ళ లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని అన్నారు. రేపు, ఎల్లుండి కూడా పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని



కావున తప్పకుండా బిడ్డలకు పోలియో చుక్కలు వేయాలని అన్నారు. అదే విధంగా బస్టాండ్ ప్రాంగణంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైద్యాధికారి రాందాస్ పాల్గొని పోలియో చుక్కలు చిన్నారికి వేశారు. నారాయణపురం గ్రామంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో



వైద్యాధికారిరులు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌ను శుభ్రంగా ఉంచాలి:ఎమ్మెల్యే



అశ్వారావుపేట ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అనంతరం బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో గల హోటల్‌లను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## సభలకు తరలిన ప్రజాపంథా నాయకులు



**అశ్వారావుపేట టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:**
ఖమ్మంలో జరుగుతున్న జాతీయ యూనిటీ మహాసభలకు మండల నుండి సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పలు వాహనాల్లో బయలుదేరి వెళ్ళారు. మూడు రోజుల పాటు జరుగుతున్న బహిరంగ సభలకు పలు గ్రామాల నుండి పలు వాహనాల్లో బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ య్య, వాసం బుచ్చిరాజు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అశ్వారావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 200ల యూనిట్‌ల లోపు గృహ వినియోగ దారులకు జీరోబిల్లును జారె అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బృహత్కర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో చేసిన హామీలన్నీ ప్రభుత్వం తక్కువ కాలంలోనే ఒక్కొక్కటి అమలు చేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెను కలిసిన పేట నూతన సిఐ

**దమ్మపేట/అశ్వారావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సిఐ జితేందర్ రెడ్డి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. అశ్వారావుపేట సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జితేందర్ ఎమ్మెల్యే స్వగ్రామం అయిన దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో జారె ఆదినారాయణను కలుసుకొని మొక్కను అందజేశారు.

## పది ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్‌లో భద్రం



**దమ్మపేట ఏజెన్సీ, మార్చి 3 ప్రభాతవార్త:**
త్వరలో జరగనున్న పది ప్రశ్నాపత్రాలను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కిషోర్ రెడ్డిని ఎంఇఓ కీసరి లక్ష్మి, నోడల్ అధికారి పి జగపతయ్య, గెజిటెడ్ హెచ్‌ఎంలు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌లు, కస్టోడియన్ అధికారులు తదితరులు శాలువాతో సత్కరించారు. ఈనెల 18వ తేదీ నుండి జరరబోయే పరీక్షల నేపథ్యంల పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని ఎస్ఐను కరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ జాను నాయక్, ధర్మ, సరళ, ఉషారాణి, విజయలక్ష్మి, పార్థసారధి, మస్తాన్, అలీ, కోటేశ్వరరావు, పెంటయ్యా, శివాజి తదితరులు పాల్గొన్నారు.

## జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అశ్వారావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:**
మండలంలోని నారాయణపురం సమీపంలో వేంచేసి ఉన్న కట్టమైసమ్మ జాతర మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మెచ్చాను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, నరసింహం, జుజ్జూరి వెంకన్నబాబు, మోహన్‌రెడ్డి, జక్కుల రాంబాబు, లక్ష్మినర్స య్యా, కుమారస్వామి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతరకు ఎమ్మెల్యేలకు ఆహ్వానం

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 03, ప్రభాతవార్త**
మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జునస్వామివారి ఆలయంలో నిర్వహించే జాతరకు రావాలంటూ ఆదివారం శాసన సభ్యులు జారే ఆదినారాయణను,సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయిని వారి వారి స్వగృహాలలో ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలను అందించారు. మార్చి 7 నుండి 9 వ తేదీ వరకు జాతరను నిర్వహిస్తున్నామని, 8 వ తేదీన స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరగనుందని తెలియజేశారు. ఆదినారాయణ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# అశ్వారావుపేట వార్త



## బహిరంగ సభలకు బయలుదేరిన నాయకులు



**దమ్మపేట, మార్చి 3 ప్రభాతవార్త:**
ఖమ్మం కేంద్రంగా జరుగుతున్న జాతీయ యూనిటీ మహాసభలకు దమ్మపేట మండలం నుండి ప్రజాపంథా నాయకులు భారీగా తరలి వెళ్ళారు. మండలంలోని జగ్గారం, మొండివర్రె, పార్కెలగండి, జమేదారుబంజర, లింగాలపల్లి, గండుగులపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజాపంథా నాయకులు దమ్మపేట చేరుకోగా వాహన శ్రేనిని నాయకులు జిల్లా నాయకులు అమర్లపూడి రాము జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వ ఫాసిస్ట్ శక్తులను ఎదుర్కోవాలంటే ఒక అఖిలభారత ఐక్య పార్టీ అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నిజమైన ఒక కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి అన్ని కమ్యునిష్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాస్‌లైన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, మార్చి 3 ప్రభాతవార్త:**
మండల కేంద్రం దమ్మపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని పోలియో చుక్కలు వేశారు. కాగా మండలంలోని అన్ని బూత్‌ల వద్ద పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసిన ఐదేళ్ళ లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో బారిన పడకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, దమ్మపేట వైద్యాధికారి మణిదీప్, నాయకులు అత్తులూరి వెంకటరామారావు, కొయ్యల అచ్యుతరావు, కాసగాని ప్రసాద్, కక్కిరాల రమేష్, గట్ట సర్వేశ్వరారవు, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్య పరిష్కరించిన జారె:



మండలపల్లిలో రహదారికి ఇరువైపులా కోతకు గురైన సమస్యను తెలుసుకున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సమస్యను పరిష్కరించడం జరిగింది. వర్షాలతో ఇరువైపులా కొట్టుకుపోయి ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మూడు రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా చర్లపల్లిలో విగ్రహాల ప్రతిష్ట

**కారేపలి, మార్చి 3, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం చర్లపల్లిలో నూతనంగా నిర్మించబడిన శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్తానం నందు ఆదివారం శ్రీ మహాగణపతి, శ్రీ నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు, దేవతా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ దాసాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ, చర్లపల్లి గ్రామస్తుల అద్వర్యంలో 3రోజుల పాటు అనేక రకాల పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చేపట్టారు. మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు కట్టడంతో పాటు గోపూజ, స్వామి వార్ల విగ్రహాలను గ్రామంలో ఊరేగించడం వంటి పలు పూజలు నిర్వహించామని తెలిపారు. అదే విధంగా 2వ రోజు ప్రాత:కాల అర్చన, దేవ పారాయణ, మూలమంత్ర అనుస్దానములు, నీరాజన మంత్ర





పుష్ప ములు చ త ం ేం వ ద పారాయణ, తీర్ద ప్రసాదాల వితరణ కావించడం జరుగుతుందన్నారు. ఇక చివరి రోజైన ఆదివారం ఉదయం యంత్రమూర్తి స్దాపన (స్వామివారి ప్రతిష్ట) ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం తర్వాత గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ తాటికొండల ఆధిత్య అనంతరామశర్మ ఆధ్వర్యంలో పలువురు బ్రాహ్మణోత్తములచే నిర్వహించగా గ్రామంలోని అనేక మంది దంపతులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఈసాల ముత్తయ్య, నాగండ్ల శ్రీనివాసరావు, ఉన్నం నాగేశ్వరరావు, ఏజెండ్ల ప్రసాద్, నాగండ్ల వెంకయ్య, బత్తుల బాబురావు, బత్తుల శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి రమేష్, వల్లభనేని రమేష్, బత్తుల శేఖర్, నెల్లూరు జగన్‌మోహన్‌రావు, తాటి రమేష్, గోగ్గుల సమ్మయ్య, నాగండ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకంతో ఊరూర వెలుగు

### మండలంలో 9వేల కుటుంబాలకు గృహజ్యోతి లబ్ది చేకూర్చే పథకం ప్రారంభం

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపలి, మార్చి 3, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా గ్యారంటీ హామీలను అమలు చేస్తుందని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి మండలంలోని విశ్వనాధపల్లి పంచాయితీ పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ నందు విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన గృహజ్యోతి కార్యక్రమాన్ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా గృహజ్యోతి పథకం కింద మంజూరు చేసిన 200ల యూనిట్ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని





ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాలను పక్కాగా అముల చేస్తామని సింగరేణి మండలంలో గృహజ్యోతి పథకం 9వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికి అమలులో ఉన్నటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రాష్ట్రంలో గల వివిధ పుణ్యక్షేత్రాలు దర్శించుకోవడం సులభంగా మారింది. తద్వారా దేవాలయాలకు ధర్మదాయ శాఖకు గతంలో కంటే 3 రేట్లు పెరిగిందని నిరుపేదలుకు సైతం రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించి సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేద ప్రజల్లో వెలుగులు నింపారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తూ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొచ్చి ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామన్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు చేయడం జరగిందన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేరుస్తాం

**కారేపల్లి, మార్చి 3, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు 6గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నామని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆదివారం పేర్కొన్నారు. ఎర్రబోడు మాణిక్యారం, చీమలపాడు, రేలకాయలపల్లి, గేడ్ వెలకాయలపల్లి గ్రామాల్లో సుమారు రూ. 30లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రహదారుల పనులను శంఖుస్తాపన చేశారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల మేరకు తెలంగాణ అభివృద్ధి ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకరాంర చేసిన రోజునే 2గ్యారంటీ పథకాలైన గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ రూ. 10లక్షలు పెంపు పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పాలనలో కొత్తవరోడి సృష్టిస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రధాన హామీలైన 6గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రత్యేకమైన శ్రద్ద చూపుతుం దన్నారు. ఇప్పటికే 2గ్యారంటీల అమలు చేసిన ప్రభుత్వం ఇటీవల కాలంలో రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేసి పథకాన్ని ప్రారం భించిందన్నారు. ప్రస్తుతం 200ల యూనిట్ల వరకు గృహ అవసరాలకు వాడుకునే వారికి బిల్లు లేకుండాలనే ఉచిత కరెంటు అందజేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మరి కొన్ని రోజులలోనే ప్రతి కుటుంబం కలగన్న సొంత ఇంటి నిర్మాణానికి ఆర్దిక సహాయం అందజేసి కార్యక్రమం ప్రారంభం కాబోతుందన్నారు. సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే ప్రభుత్వం ఏర్పడిన సుమారు 80రోజులలోపే సింగరేణి మండలంలో రూ. 2కోట్లతో సీసీ రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మరొక నెల తర్వాత మరికొన్ని నిధులతో సీసీ రోడ్డు నిర్మాణాలు చేపడతామన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలకు అందిస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మొదలుపెట్టిన నాటి నుండి నేటి వరకు సుమారు 17కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారంటే సంక్షేమం పైన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందన్నారు. పోడు భూముల్లో బోర్లు వేసుకునేందుకు గిరిజనులతో పాటు గిరిజనేతరులకు అవకాశం కల్పిస్తామని ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో ఈ అంశంపైన మాట్లాడి ప్రత్యేకంగా ఐటీడీ అధికారులతో ముగ్గురు మంత్రుల సమక్షంలో అటవీశాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే గిరివికాస్ బోర్లను ఎవ్వరూ అడ్డుకోవద్దని ప్రభుత్వం అటవీశాఖాధికారులకు ఇప్పటికే తెలిపిందన్నారు. సింగరేణి మండలంలో రూ. 2కోట్లతో సీసీ రోడ్డు నిర్మించేందుకు నిదులు మంజూరు అఆయ్యాయన్నారు. మరొక నెల తర్వాత మరికొన్ని నిధులతో సీసీ రోడ్డు నిర్మాణాల చేపడతామన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలకు అందిస్తుందన్నారు. ఉఇచిత బస్సు ప్రయాణం మొదలుపెట్టిన నాటి నుండి నేటి వరకు సుమారు 17కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారంటే సంక్షేమం పైన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందన్నారు. పోడు భూముల్లో బోర్లు వేసుకునేందుకు గిరిజనులతో పాటు గిరిజనేతరులకు అవకాశం కల్పిస్తామని ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో ఈ అంశం పైన మాట్లాడి ప్రత్యేకంగా ఇటీడీ అధికారులతో ముగ్గురు మంత్రుల సమక్షంలో అటవీశాఖాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రభుత్వం అం దించే గిరి వికాస బోర్లను ఎవ్వరు అడ్డుకోవదద్దని ప్రభ/త్వం అటవీ శాఖాధికారులకు ఇప్పటికే తెలిపింద న్నారు. మండలంలో అధికారులతో సైతం మాట్లాడానని బోర్లను అడ్డుకుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. చీమలపాడు ఘటనలో బాధితుల తరుపున పోరాడానని, బాధితుల పక్షాన జిల్లా ప్రదాన ఆస్పత్రిలో నష్టపరిహారం చెల్లించాలని, చేసిన దర్నాకు లొంగిన ఆనాటి ప్రభుత్వం బాధితులకు కంటి తుడుపు చర్యగా నష్టపరిహారం చెల్లించింద న్నారు. పోడు భూములకు పట్టాలిచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ సొంతమని మళ్ళీ అర్హులైన వారందరికి పోడు పట్టాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ బానోతన హీరాలాల్, ప్రత్యేక అధికారి రామకృష్ణ, పంచాయితీరాజ్ అధికారి వాసు, సీఐ బి తిరుపతిరెడ్డి, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా టీపీసీసీ ఉపాద్యక్షురాలు పగడాల మంజుల, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్‌నాయక్, మేదరి టోనీ, బోళ్ళ రమేష్, తాజుద్దీన్, నాయకులు బానోత్ దేవ్లానాయక్, బానోత్ రామ్మూర్తి నాయక్, దారావత్ వినోద్, గడ్డం వెంకటేశ్వర్లు, సట్టు వీరభద్రం, ఈసాల నాగేశ్వరరావు, తోటకూరి శోభారాణి, మాలోత్ బావ్‌సింగ్, చందర్, కడియాల సుధాకర్, గన్యా భూక్యా రాంబాబు, తోటకూరి రాంబాబు, చాగంటి వెంకటేశ్వర్లు, ఈదర చలపతి, కోర్లపాటి కృష్ణమూర్తి, కుర్సం సత్యనారాయణ, బానోతు సక్రాం, మేదరి రాజా, భూక్యా వాచ్యా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో పల్స్‌పోలియో విజయవంతం



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 03, ప్రభాతవార్త**

పోలియో వ్యాధి బారీన పడకుండా 5 సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో తెలంగాణా వ్యాప్తంగా ప్రారంభించిన పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం మండలంలో విజయవంతం అయింది. మండల వ్యాప్తంగా 3147 మంది చిన్నారులను గుర్తించగా మొదటి రోజే3091 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి టార్గెట్‌ను ఛేదించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్నఈ కార్యక్రమంలో మిగిలిన రెండు రోజులు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ అందని చిన్నారులను గుర్తించివారికి కూడా పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని మండల వైద్యాధికారి ప్రియాంక తెలియజేశారు. మండల వ్యాప్తంగా 103 మంది సిబ్బంది పాల్గొని మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్ళి ఈ పోలియో విజయవంతం చేశారని తెలియజేశారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం



**కారేపల్లి,మార్చి 3,, ప్రభాతవార్త :**

పోలియో రహిత సమాజానికి పుట్టిన బిడ్డ మొదలుకొని 5సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వెయించాలని డా॥ సురేష్ ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లిలో బీసీ కాలనీ అంగనానఇవడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0-5ఏండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు మండల వ్యాప్తంగా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు 4,5వ తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాద్యాయులు రఘుపతి, ఆశా వర్కర్ కళ్యాణ్, అంగన్వాడీ సిబ్బంది శోభ తదితరులు పల్గొన్నారు.




# వైద్య రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత

**పోలియో రహిత సమాజంగా తీర్చి దిద్దుదాం**

**6,799 మంది చిన్నారులకు వ్యాక్సిన్**

**పల్స్‌పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి, మార్చి 3, (ప్రభాతవార్త):*

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైన 27వ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ నందు 0 టూ 5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఎమ్మెల్యే డా. రాఘమయి కార్యక్రమాన్ని ప్రారంభించారు . పల్స్ పోలియో కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 27 సార్లు పల్స్ పోలియో చుక్కలు 27 సార్లు 0 నుండి 5 ఏళ్లలోపు చిన్నారులకు వేయడం జరిగింది. 2011 -2012 సంవత్సారానికి సంబంధించి పోలియోకు సంబంధించిన వ్యాధులు రావడంలేదని భవిష్యత్‌లో పోలియో రహిత సమాజంగా తీర్చి దిద్దే విధంగా ఆరోగ్యశాఖ అధికారులకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ సూచించారు. సత్తుపల్లి మండల వ్యాప్తంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 7155 మంది ఉన్నప్పటికీ ఆదివారం 45 బూత్‌లను ఏర్పాటు చేయగా, 6799 మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్ చుక్కలు వేయడం జరిగిందని, మండలంలో 95 శాతం పిల్లలకు వ్యాక్సిన్ వేయడం జరిగిందని గంగారం ప్రాథమిక వైద్యాధికారి డా. ఆర్. అవినాష్ తెలిపారు. అదే విధంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలోని మాతా, శిశు సంక్షేమ వార్డును ఎమ్మెల్యే డా. రాఘమయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో ఉన్న తల్లి, పిల్లలను పరిశీలించి వారి యొక్క ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌లోని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సిబ్బంది వారికి అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, హాస్పిటల్ లోపల మరియు బయట పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో సీతారామ్, వైద్యాధికారి అవినాష్,ఆస్పత్రి సిబ్బందితో పాటు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కల్లూరు ఆర్డీవో శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మందపాటి రవీంధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి కమల్ పాషా, బత్తుల భరత్, దొడ్డా శ్రీనివాస్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.





## నేడు సత్తుపల్లిలో మంత్రి పొంగులేటి పర్యటన

*సత్తుపల్లి, మార్చి 3, (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం సత్తుపల్లిలో పర్యటించనున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి ఆదివారం పత్రికలకు తెలిపారు. సోమవారం ఉదయం 11. గంటలకు సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్‌లో జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొని వివిధ శాఖలకు సబంధించిన అధికారుల యొక్క ప్రగతిపై చర్చించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సత్తుపల్లి మున్సిపాలిటికి సంబంధించిన బడ్జెట్ సమావేశంలో అధికారులకు సమీక్షా సమావేశం మంత్రి పొంగులేటి నిర్వహించనున్నారు. ఈ సమీక్షా సమావేశానికి సకాలంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరు కావాలని కార్యాలయ ఇంచార్జి కోరారు. అనంతరం సాయంత్రం 5. గంటలకు వైరా పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి పాల్గొననున్నారు.

## జన సమీకరణకు సిపిఐ సన్నాహాలు

*సత్తుపల్లి, మార్చి 3, (ప్రభాతవార్త):*

త్వరలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల దృష్ట్యా సిపిఐ పార్టీ తమ సత్తా చాటేందుకు జిల్లా కేంద్రమైన ఖమ్మంలో సోమవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రజలను పెద్ద ఎత్తున తరలించేందుకు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ స భ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో ఆదివారం ఆ మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ఖమ్మంలో జరిగే సమావేశానికి పె ద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎనికల్లో బీజేపిని గద్దె దింపడమే లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు దండు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు చాడా వెంకట రెడ్డి, ఆ పార్టీ నాయకులు భాగం హేమంతరావు, పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కొత్తగూడెం పార్టీ కార్యదర్శి కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎండి. మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్ తదితర ప్రముఖులు పాల్గొంటున్నారని, ఈ సమావేశానికి సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు రామలక్ష్మీ, రంజాన్ భీ, నారాయణరావు, రాములు, పుష్ప, ధనలక్ష్మీ, కుమారి, పూచమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సత్తెమ్మ తల్లి జాతర తిరునాళ్లు ప్రారంభం



*సత్తుపల్లి,మార్చి 3, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామ సమీపంలో వేంచేసి యున్న శ్రీ గుట్ట సత్తెమ్మ జాతర తిరునాళ్ల మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది మూడు రోజుల పాటు నిర్వహించే ఈ జాతర మహోత్సవాలకు అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. జాతర ఉత్సవాలు ప్రారంభమైన తొలి రోజు ఆదివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగేంధర్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి ప్రత్యేక సాదర స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, దామోదర్‌రెడ్డి, రామారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ జాతర మహోత్సవాలు 3,4,5 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. భక్తులకు ప్రతి రోజు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గిరిజన " ఆణిముత్యం "

*సత్తుపల్లి, మార్చి 3, (ప్రభాతవార్త):*

కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిదే లేదని ఓ గిరిజన యువతి ఒకే సారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఘనత సత్తుపల్లి, మండలం, బి. గంగారం గ్రామంలోని సోయం విజయకు దక్కింది. 1వ తరగతి నుండి 10 వతరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్ మరియు డిగ్రీ, పీజి వరకు ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివి ఆమె మార్కులు సాధించింది. మండలంలోని బి. గంగారం బెటాలియన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సోయం బాలరాజుతో వివాహం అనంతరం ఆమెను భర్త ప్రోత్సాహంతో పిజి కెఎల్ఆర్. పాల్వంచ, బీఈడి పాలకొల్లు నర్సాపురం, టిటిసి నందిగామలో పూర్తి చదివి రెండు నెలల పాటు అవనిగడ్డలో శిక్షణ తీసుకొని ఒక ఏడాది పాటు ఆన్‌లైన్‌లో పోటీ పరీక్షలకు తర్ఫీదు పొందు 2023లో గురుకులం నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకొని పట్టుదల, కృషితో చదివి ఇటీవల ప్రకటించిన ప్రకటించిన ఫలితాల్లో సోయం విజయ ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించింది. ఈ పోటీ పరీక్షలను గురుకులాల్లో జూనియర్ లెక్చరర్ తెలుగు, పిజిటి తెలుగు, టిజిటి తెలుగు, టిజిటి సోషల్‌లో ఒకే సారి ఈ నాలుగు ఉద్యోగాలు దక్కించుకొని గిరిజన జాతిలోనే సోయం విజయ ఆణిముత్యంగా నిలిచిందని, దీనికి చిన్న తనం నుండి తల్లిదండ్రులు రామలక్ష్మీ, సూర్యనారాయణల ప్రోత్సాహం ఫలితం, వివాహం అనంతరం భర్త సోయం బాలరాజు సహకారంతో తాను ప్రభుత్వ ఉద్యోగాలు సాధించానని తనకు ఎంతో సంతోషంగా ఉందని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేతుల మీదుగాఉద్యోగ నియామక పత్రం అందుకోనున్నట్లు సోయం విజయ సంతోషం వ్యక్తం చేశారు. గిరిజన కులంలో ఒకే వ్యక్తి నాలుగు ఉద్యోగాలు సాధించడం పట్ల సత్తుపల్లి ఆదివాసీ ఉద్యోగ జేఏసీ నాయకులు ధార భీమయ్య తిరుపతిరావు రాజారావు, రమాదేవి, కణితి నర్సింహారావు, వక్కా వీరస్వామి, ఎ. రాంమ్మూర్తి, కె. నరేష్, సోయం నాగేశ్వరరావు, స్నేహాంజలి, అభిలాష్, లత తదితరులు సోయం విజయను అభినందించారు.



## గౌసియాకు అభినందనలు తెలిపిన ముస్లిం మత పెద్దలు

*తల్లాడ, మార్చి 03, (ప్రభాతవార్త)*

గురుకుల టీచర్‌గా ఉద్యోగం సాధించిన తల్లాడకు చెందిన షేక్ గౌసియాకు ముస్లిం మత పెద్దలు అభినందనలు తెలిపారు. చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు విజయం సాధించాలని ఆకాంక్షించారు. చదువు ద్వారానే సమాజంలో పేరు ప్రఖ్యాతులు ఉంటాయని ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు అన్నారు.

## చుక్కల మందుకు చక్కని స్పందన

*తల్లాడ, మార్చి 03, (ప్రభాతవార్త)*

తల్లాడ మండలంలో చుక్కల మందుకు చక్కని స్పందన కనిపించింది. ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి దొడ్డా శ్రీను పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు రోజుల ముందే కార్యక్రమం విజయవంతం కోసం మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో సిబ్బంది విస్తృత ప్రచారం చేపట్టారు. మండలంలో 4,904 శాతం మంది చిన్నారులు ఉండగా 56 కేంద్రాల ద్వారా 4,665 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్. దామోదర ప్రసాద్, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, డాక్టర్ రత్న మనోహర్, సీహెచ్ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, వసంతకుమారి, మేరమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతూల్యం పాటించాలి

*కల్లూరు, మార్చి 03, (ప్రభాతవార్త)*

ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతూల్యం పాటించాలని గ్రీన్ వారియర్ పర్యావరణ వేత్త జేబిఎస్. చంద్రశేఖర్ కోరారు. ఆదివారం కల్లూరులోని గురుకుల కళాశాలలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వేసవిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని, అడవులు అంతరించి పోతున్న నేపథ్యంలో ఉష్ణోగ్రతలు పెరిగి మానవులకు ఇబ్బందులు కలుగుతాయని వివరించారు. భూమిపై ప్రతి జీవరాశి బ్రతికి ఉండాలని, చెట్లు పర్యావరణ పరిరక్షణకు ఆహ్లాదకరంగా ఉండేందుకు చెట్లు పెంచాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట రమణ, సంజీవరావు, శైలజ, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# 97శాతం పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం

**నేలకొండపల్లి, మార్చి 3 (ప్రభాతవార్త):** పోలియో రహిత సమాజం కోసం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆదివారం నేలకొండపల్లి మండలంలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం 97 శాతం విజయవంతమైంది. ఈ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్థానిక ఎంపిపి వజ్జ రమ్య



చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అలాగే, కొరట్లగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, కొత్తకొత్తూరు గ్రామంలో మండల కాంగ్రేస్ నాయకుడు వెన్నపూసల సీతారాములు, అప్పలనర్సింహాపురం గ్రామంలో



వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఎనికె జానకిరామయ్య చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. నేలకొండపల్లి మండలంలో మొత్తం 1972 మంది ఐదేళ్ళ లోపు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలను వేసేందుకు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందు కోసం 21 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసారు.



ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పల్స్ పోలియో కేంద్రాలలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేసారు. అలాగే, ఇందుకోసం మొబైల్ టీమ్‌లను వైద్యశాఖ అధికారులు ఏర్పాటు చేసారు. అలాగే, సోమ, మంగళవారాలలో కూడా వైద్య సిబ్బంది, ఆశావర్కర్‌లు ఇంటింటికి తిరిగి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని



నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, ఎంపివో శివ, డాక్టర్ నాగమణి, పిహెచ్‌ఎన్ చావ దుర్గ, హెచ్‌ఇవో వీరన్న, చంద్రశేఖర్, ఫీల్డ్ సూపర్‌వైజర్ ఏడుకొండలు, వెంకన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### నాటి గురువులకు ఘన సత్కారం

**కామేపల్లి, మార్చి 3 (ప్రభాతవార్త):** కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. 2003-2004 ఎస్ఎస్‌సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదిక పైకి వచ్చి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి గురువులను సాంప్రదాయబద్ధంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు ఆత్మీయ అనురాగాలను, తీపి గుర్తులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆనందాన్ని



పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైలజ, నాటి గురువులు వై.నాగేశ్వరరావు, డి.బాలరాజు, జగ్గయ్య, షరీఫ్, ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది గోపాల్, పూర్వ విద్యార్థులు పేరసాని సందీప్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సురేష్, రమేష్, సరిత, ఉష, రాజేశ్వరి, వినయ, లత, రజిని, మహేశ్వరి, కుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యం

**కామేపల్లి, మార్చి 3 (ప్రభాతవార్త):** పిల్లల నిండు జీవితానికి 2చుక్కలని ఎంపీపీ బానోతు సునీత, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, ఎంపీడీవో జి.రవీందర్, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, పంచాయితీ ప్రత్యేక అధికారి బి.తారాదేవిలు అన్నారు. కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. పోలియో



మహామ్మారిని తరిమేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా అందరు కృషి చేయాలని కోరారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొ దలుకొని 5ఏళ్ళలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తొలిరోజు పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి వారి ఇండ్లకు వెళ్ళి సోమ,



మంగళవారాల్లో పోలియో చుక్కలు సిబ్బంది వేయడం జరుగుతుందన్నారు. ఇంటింటా పల్స్ పోలియో కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సుధారాణి, పిహెచ్‌ఎన్ కళావతి, హెచ్‌ఈవో బి దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, స్టాఫ్‌నర్సు పుష్పలత, ఏఎన్ఎం ఉ ష, ఫార్మసిస్ట్ సిరాజ్ ఉన్నిసాబేగం, ఆర్ఐ సక్రు నాయక్, బానోత్ రాందాస్‌నాయక్, అజ్మీర రాజునాయక్, మానుకొండ ఆనందరావు, వర్ద ఇసాక్, పల్స్ పోలియో సిబ్బంది పాల్గొన్నారు.

- లక్ష్యానికి మించి పోలియో చుక్కలు....

కామేపల్లి మండలంలో పోలియో చుక్కలను పల్స్ పోలియో సిబ్బంది లక్ష్యానికి మించి వేశారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5ఏళ్ళలోపు పిల్లలు 2,900 మందికి పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 3757మందికి పోలియో చుక్కలు వేసి లక్ష్యాన్ని అధిగమించారు. డాక్టర్లు ఎన్.చందన, జి.శిరీషల సారధ్యంలో 172మంది సిబ్బంది మండలపరిధిలోని 24గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన 41బూతులలో, కొత్త లింగాల క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ట్రాన్సిస్ట్ కేంద్రం లో చుక్కలను వేశారు. మండలాన్ని 4రూట్లుగా విభజించి మొబైల్ టీం పర్యవేక్షణలో రూట్ ఆఫీసర్ల భాగస్వామ్యంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించారు. సంచార జీవనం సాగిస్తున్న వారి పిల్లలను కూడా గుర్తించి పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు నరేందర్, శ్రీనివాసరావు, రమణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లుపాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

**దుమ్ముగూడెం (ప్రభాతవార్త):** జాతీయ పల్స్ పోలియో మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో విజయవంతం అయినట్లు పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ పుల్లారెడ్డి తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద జెడ్పిటిసి తెల్లం సీతమ్మ ప్రారంభించారు. మండలంలోని మూడు ఆరోగ్య కేంద్రాల పరిధిలో 4207 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా చుక్కలు వేసినట్లు, 95 శాతం టార్గెట్ రీచ్ అయ్యామని, మిగతా వారికి సోమ, మంగళవారాల్లో పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో డాక్టర్లు రేణుక రెడ్డి, సుభాష్, మూడు పిహెచ్సిల వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జీరో కరెంటు బిల్లు రావడం లేదా...? అయితే ఇలా చేయండి...

**ముదిగొండ, మార్చి 3, (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం తెల్లరేషన్ కార్డు ఉండి 200ల యూనిట్లు లోపు వినియోగించినట్లయితే వారికి ఖచ్చితంగా గృహజ్యోతి పథకం వర్తిస్తుంది. ఈ పథకం కింద ఈ నెల 1వ తేదీ నుండి లబ్దిదారులకు విద్యుత్ సిబ్బంది జీరో (0) బిల్లులు ఇవ్వడం జరుగుతుంది. తెల్లరేషన్ కార్డు ఉండి 200ల యూనిట్లు తక్కువగా రీడింగ్ ఉన్నా కానీ జీరో బిల్లు రకపోతే లబ్దిదారులు ఆందోళన చెందకుండా మీ యొక్క తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో తీసుకొని మండల ఆఫీసులో సంప్రదిస్తే అక్కడ అధికారులు రేషన్‌కార్డు నెంబరు ఆన్‌లైన్ చేస్తారు. అప్పుడు ఆటోమెట్రిక్ మీ కరెంట్ బిల్లు జీరో అవుతుంది.

## పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి



**ఖమ్మం రూరల్, మార్చి03, (ప్రభాతవార్త):** మండల పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా ఎంపిపి బోడ మంగీలాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు అర్హులైన ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పల్స్ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

**పాల్వంచ, మార్చి 3 - (ప్రభాతవార్త):**



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) జిల్లా శాఖ అధ్యక్షుడు, న్యాయవాది ఆంగోత్ వెంకటేష్ నాయక్ అధ్యక్షతన కొత్తగూడెం ముఖ్య నాయకుల సమావేశం పాల్వంచ పట్టణంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య పాల్గొని మాట్లాడారు. ఎస్‌హెచ్‌ఆర్‌సీ నేషనల్ చైర్మన్ స్వప్నయం ఆధ్వర్యంలో బలమైన లీగల్ ప్రొసీజర్‌తో ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులపై ప్రజలపై అవగాహన చైతన్యం కల్పించడం మా సంస్థ ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లా సమన్వయ కర్తగా భూమి మణికంఠ, జిల్లా ఉపాధ్యక్షులుగా మారెల్లి విజయ్‌కుమార్, అధికార ప్రతినిధిగా తాళ్ల రాంబాబు, కొత్తగూడెం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా వేముల సతీష్, ప్రధాన కార్యదర్శి గూడురు కిరణ్, పాల్వంచ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా చెంచాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా తోట రాధాకృష్ణలకు నియామక పత్రాలు అందించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తుంది**

**బడ్జెట్లో విద్యకు ప్రభుత్వం పెద్దపీట**

**పర్యాటక ప్రాంతంగా జాలిముడి ప్రాజెక్టు అభివృద్ధి**

**బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



(మధిరరూరల్/ఎర్రుపాలెం-ప్రభాతవార్త): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పది సంవత్సరాలు అధికారంలో ఉండి అమలుచేయని గత బీఆర్ఎస్ పాలకులు మూడు నెలలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్యారెంటీలు అమలుచేయడం లేదని విమర్శలు విడ్డూరంగా ఉందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తుందని ఎద్దేవా చేశారు. ఆదివారం ఖమ్మంజిల్లా మధిర మండలంలోని రొంపిమళ్ల, జాలిముడి ప్రాజెక్టుల వద్ద బీటీ రోడ్ల నిర్మాణానికి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రవేశపెట్టామన్నారు. ఇప్పటివరకు 19కోట్లమంది మహిళలు ఉచిత బస్సులో జీరో టిక్కెట్లు తీసుకున్నారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.పదిలక్షలకు పెంచటం, మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలీండర్, అర్హులైన లబ్ధిదారులకు 200యూనిట్ల వరకు ఉచితంగా గృహ విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రాష్ట్రంలో 25వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రూపు-1 నోటిఫికేషన్ కూడా వేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేయడంతోపాటు నోటిఫికేషన్ వేసిన ప్రశ్నాపత్రాలు లీకేజీ కాకుండా పరీక్షలను చాలా పారదర్శకంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. పేద బడుగు బలహీనవర్గాల నిరుద్యోగ యువతీయువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిష్ణాతులైన ఫ్యాకల్టీతో జ్యోతిరావ్‌పూలే ప్రజాభవన్ నుంచి ఉచితంగా కోచింగ్ ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలు ఒకేచోట నిర్మాణం చేస్తామన్నారు. కామన్ ప్లేగ్రౌండ్, ల్యాబ్ తదితర సౌకర్యాలు కల్పించడంతోపాటు మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా డవలప్ చేయనున్నామని వివరించారు. జాలిముడి ప్రాజెక్టు ఎడమ, కుడి కాల్వల ద్వారా రెండు మండలాలకు తాగు, సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు సెలవుల్లో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపడనికి జాలిముడి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. జాలిముడి ప్రాజెక్టు వద్ద బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.52లక్షల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో మధిర నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు.

### ఎండపల్లిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు...

మధిర నియోజకవర్గంలో పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి మధిర మండలం ఎండపల్లిలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎండపల్లి గుట్టలను ఇప్పటికే సర్వే చేసి పరిశ్రమ స్థాపన కోసం గుర్తించామని చెప్పారు. ఎండపల్లి పారిశ్రామిక వాడలో పరిశ్రమలు పెట్టడానికి వచ్చేటటువంటి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఎండపల్లి పారిశ్రామిక వాడ అభివృద్ధిలో భాగంగా రూ.2.80కోట్లతో రొంపిమళ్ల నుంచి ఎండపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. త్వరలో ఎండపల్లి పారిశ్రామిక వాడకు భూమిపూజ చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఎస్ఈ రామచంద్రమౌళి, ఏఈ ప్రదీప్, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మెండెం లలిత, కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గొల్లమందల శ్రీనివాసరావు, రామారావు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, దేవభక్తిని పెద్దబ్బాయి, చీదిరాల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఒకటోతేదీన ఉద్యోగులకు జీతాలు

రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఒకటోతేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఎర్రుపాలెం మండలంలోని అయ్యవారిగూడెం నుంచి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ.6.50కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డుకు, భీమవరం నుంచి గోసవీడు వరకు రూ.16కోట్లతో ప్లైవోవర్, బీటీ రోడ్డు నిర్మాణానికి, భవాణీపురం నుంచి కాచవరం గ్రామం వరకు రూ.16కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణానికి భట్టి విక్రమార్క శంకుస్థాపనలు. ఆయా గ్రామాలకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు నాయకులు, గ్రామస్థులు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. అనంతరం భీమవరం గ్రామంలో యరమల పూర్ణచంద్రారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2019 ఆగస్టు ఒకటోతేదీ నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ఒకటోతేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చిన చరిత్ర లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతీయువకుల ఉద్యోగ నియామకాల కోసం టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేశామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రూపు-1, డీఎస్సీ తదితర ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నియామకం చేయనున్న ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి పేద, మధ్యతరగతి నిరుద్యోగ యువతీయువకులు హైదరాబాద్ వచ్చి లక్షలరూపాయలు వెచ్చించే ఆర్థిక స్థోమత లేనందున వారికి వెసులుబాటు కల్పించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటుచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న జ్యోతిరావ్‌పూలే ప్రజాభవన్‌లో అద్భుతమైన స్టూడియో నిర్మించి నిష్ణాతులైన లెక్చరర్లతో నిరుద్యోగ యువతీయువకులకు ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ ఇప్పించనున్నామని తెలిపారు. కోచింగ్‌కు సంబంధించి టైంటేబుల్ ముందుగానే ప్రకటించి ఆ టైంటేబుల్ అనుగుణంగా తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. నిరుద్యోగ యువతీయువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ కోచింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు, ప్రభుత్వ ఆకాంక్షల మేరకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడీనపటీసీ శీలం కవిత, కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, అనుమోలు కృష్ణారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

(మొదటి పేజీ తరువాయి..)

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై మార్చి 1 నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌కు ముందు 10265 ధరణిపర్యవేక్షకులు, ధరణి పర్యవేక్షకులతో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై మార్చి 1 నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌కు ముందు 10265 ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు క్షేత్ర రికార్డ్స్ నమోదు పరిశీలనల అనంతరం ప్రత్యేక డ్రైవ్‌లో 1300 దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. వీటిలో 800 దరఖాస్తులను ఆమోదించి, రైతులకు పాస్‌బుక్‌ల జారీకి సిఫారసు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల్లో ఆదివారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు, ఆదివారం కలెక్టర్ సుమారు 510 దరఖాస్తులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిష్కారానికి పటిష్ట కార్యచరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపడుతున్నట్లు ఆయన అన్నారు. మండలాల్లో అధికారులతో బృందాలు ఏర్పాటు చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పంచాయతి కార్యదర్శులు, ఆర్ఐలు,డిటిలతో బృందాలు ఏర్పాటు చేసి మండల స్థాయిలో తహసీల్దార్లు,డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు,జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆపైన సిసిఎల్ఏ వరకు ప్రతి దరఖాస్తు నమోదు చేస్తున్నట్లు ఆయన అన్నారు. రికార్డుల ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలనకు గ్రామస్థాయిలో అర్జీదారుల భూముల వరకు బృందాలు వెళ్లుతున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకుని రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని నిర్ణయం తీసుకోనున న్నట్లు ఆయన అన్నారు. మండలాల నుండి వచ్చిన దరఖాస్తులు, జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లోని పర్యవేక్షకులచే పరిశీలన చేయించనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో పర్యవేక్షకునికి 5మండలాల చొపున బాధ్యతలు అప్పగించినట్లు ఆయన అన్నారు. తహాశీల్దార్ల నుండి ఆర్డీవో,అదనపు కలెక్టర్ల ద్వారా కలెక్టర్‌కు సమర్పించిన ఫైళ్ల పర్యవేక్షకులు క్షుణ్ణంగా పరిశీలించి అంగీకారం,తిరస్కరణ విషయమై తగు నివేదికతో కలెక్టర్‌కు సమర్పించి కలెక్టర్ ఆమోదం పిదప ధరణిలో అప్లోడ్ చేస్తారని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్‌గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు, ఓఎస్డీ నాగేశ్వరరావు, ధరణి కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

**పసిబిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక ఆయుదం రెండు పోలియో చుక్కలే**

**- శేఖరం బంజర పీహెచ్‌సీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక అల**

పాల్వంచ, మార్చి 3 - ప్రభాతవార్త: జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం శేఖరంబంజర పీహెచ్‌సీలో పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పోలియో చుక్కలు వేసి పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక ఆయుధం ఈ రెండు పోలియో చుక్కలేనని, పోలియో రహిత సమసమాజ స్థాపనకు ప్రతీ తల్లిదండ్రులు ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుకనకలు వేయించాలని అన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు జిల్లాలో 97,572 మంది చిన్నారులను గుర్తించినట్లు చెప్పారు. 925 కేంద్రాలతో పాటు అధనంగా 38 మొబైల్ టీములు, 33 ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 427 మంది, అంగన్‌వాడీ సిబ్బంది 1933, ఆశా కార్యకర్తలు 1440, ఇతరులు 191 మొత్తం 3991 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వివరించారు. గోదావరి పరివాహక ప్రాంతాలైన ఇసుక దిబ్బలో పోలియో కార్యక్రమం నిర్వహణకు బోటు ఏర్పాటు చేశామని, అదే విధంగా కొండవాయిలో వ్యాక్సిన్ వేసేందుకు మోటార్ బైక్ టీము ద్వారా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న మూడు రోజుల పాటు ఆశాలు, ఏఎన్‌ఎంలతో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతీ చిన్నారికి పోలియో చుక్కలు పరిశీలన చేపించి చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్వయంగా తన చేతులతో తానే పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, డాక్టర్ బాలాజీ నాయక్, పీవో డాక్టర్ కృష్ణకుమారి, నాగభూషణం, వైద్య సిబ్బంది, పాల్వంచ డీటీ, పట్టణ ఆరోగ్య కేంద్ర ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

---

## నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 3 - ప్రభాతవార్త: ధరణి పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నందున రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమవుతారని, సోమవారం మార్చి 4వ తేదీన కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని చెప్పారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

**-ఒక మావోయిస్టు మృతి బస్తర్ ఫైటర్స్‌కి చెందిన జవాన్ మృతి**

చర్ల ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా హిదూద్ అటవి ప్రాంతంలో ఆదివారం ఉదయం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో బస్తర్ ఫైటర్స్ విభాగానికి చెందిన జవాన్ రమేష్ మృతి చెందాడు. కాల్పుల అనంతరం ఆ ప్రదేశాన్ని గాలించిన బలగాలకు ఏకే 47 ఆయుధం కలిగిన ఒక మావోయిస్టు మృతి చెందాడు. మృతి చెందిన మావోయిస్టు వివరాలు తెలియాల్సి ఉంది. కాంకేర్ జిల్లాలోని చోటి బితియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఈ ఎదురుకాల్పులను బస్తర్ ఐజి సుందర్ రాజన్ ధృవీకరించారు.

# 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీల పట్ల సంబంధిత హెచ్ఎం, వార్డెన్ సబ్జెక్ట్ టీచర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థినీలు ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పరీక్షలు సక్రమంగా రాసేలా చూడాలని, పదవ తరగతి పరీక్షల స్టేట్ స్పెషల్ ఆఫీసర్, ట్రైకర్ జీఎం అయినా శంకర్‌రావు సంబంధిత హెచ్ఎంలకు ఆదేశించారు. ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి-1, గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినీల యొక్క హాజరు పట్టికలను, జీసీసీకి సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం పదవ తరగతి విద్యార్థినీలతో ప్రీ ఫైనల్ ఎగ్జామ్ నడుస్తున్నందున పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీలు పరీక్షలు ఏ విధంగా రాస్తున్నది, విద్యార్థినీలను అడిగి తెలుసుకుని, పరీక్షలు అంటే మనసులో



ఎటువంటి భయాందోళనలు పెట్టుకోవద్దని, మనసును ప్రశాంతంగా ఉంచుకొని ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారంతో పాటు ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నందున, క్రమం తప్పకుండా ప్రతిరోజు క్లాసులకు అటెండ్ అయి సబ్జెక్టుల పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, సంబంధిత సబ్జెక్టు టీచర్లు విద్యార్థినీల యొక్క మానసిక స్థితి గతిని గమనించి ప్రతిరోజు వారికి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అలాగే పదవ తరగతి పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ అందించాలని, ఎవరైనా విద్యార్థినీలు పాఠశాలల్లో కరెంటు పోకుండా చూడాలని, ఎవరైనా విద్యార్థినీలు అస్వస్థతకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకొని పోయి వైద్య చికిత్సలు చేయించాలని, కొందరు పిల్లలు పరీక్షలు అంటే భయపడతారని, ఆ భయాన్ని సంబంధిత టీచర్లు పిల్లల దరిచేరకుండా చూసి వారు పరీక్షలు ధైర్యంగా రాసేలా అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీరు సమయానికి అనుకూలంగా మెనూ ప్రకారం భోజనంతోపాటు అవసరమైతే స్నాక్స్, రాత్రి స్టడీ సమయంలో టీ, కాఫీలు అందించాలని ఆయన అన్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, వార్డెన్‌లతో పాటు సంబంధిత ఏటీడీవోలు, స్పెషల్ ఆఫీసర్‌లు అందరూ పదవ తరగతి పబ్లికన పరీక్షలు గిరిజన విద్యార్థులు బాగా రాసి అందరూ ఏ గ్రేడ్‌లో పాస్ అయ్యే విధంగా ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటీడీఓ నరసింహారావు, హెచ్ఎం నాగమణి, వార్డెన్ జానకి, పాఠశాల సబ్జెక్ట్ టీచర్లు పాల్గొన్నారు.

# రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం భారీగా విరాళాలు సమకూరాయి. హైదరాబాద్‌లోని మణికొండ వాస్తవ్యులు గోపినాథ్‌రావు రూ.1లక్ష, ఖమ్మం జిల్లా మధిర మండల వాస్తవ్యులు వి.దుర్గాప్రసాద్, అరుణ దంపతులు రూ.1లక్ష విరాళాన్ని అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహింపజేసి అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డుకు అడ్డుగా ఉన్న కరెంటు స్తంభం తొలగింపు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు సహకారంతో మండలంలోని సోంపల్లి గ్రామపంచాయతీలో గంగ్రగొల్లపల్లి గ్రామంలో 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యారు. అట్టి సిసి రోడ్డుని నిర్మాణం చేపట్టేందుకు కరెంటు స్తంభం అడ్డం రావడంతో గ్రామస్తులు ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశారు. 15 రోజులు గడిచిన సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు మోరంపల్లి బంజర్ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. అక్కడే ఉన్న విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించి వెంటనే విద్యుత్ స్తంభాన్ని తొలగించి మరొక చోట వేసి గ్రామస్తుల సమస్య పరిష్కరించాలని ఆదేశించడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాన్ని తొలగించి సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, బోరెం సంపత్‌కుమార్, విద్యుత్ శాఖ లైన్ మెన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి హామీని నెరవేరుస్తుంది

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామ పంచాతీ పరిధిలో గృహజ్యోతి పథకాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహ జ్యోతి పథకం కింద 0 నుండి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీని అమలు చేయడం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటమే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రతి పేదవానికి అభివృద్ధి ఫలాలు అదేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ఐదు లక్షలు అందిస్తామని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు. సబ్సిడీ కింద ఎల్పిజి గ్యాస్ రూ.500లకే అందించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మొరంపల్లి బంజర మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పినపాక నియోజకవర్గం పి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యుత్ శాఖ ఏఈ, అధికారులు, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**-ఏజెన్సీలో అత్యాధునిక లాప్రోస్కోపీ సేవలు నేతాజీ వైద్యశాలలో అందించడం అభినందనీయం**

**-జెడ్పీటీసీ ఇర్పా శాంత**

చర్ల ప్రభాతవార్త:



భద్రాచలం నేతాజ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం చర్ల జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంత, ఎంపీపీ కోదండ రామయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు ఉపేయడం అభినందనీయం అన్నారు. భద్రాచలం పట్టణంలో అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపి వైద్య సేవలు శ్వాసకోశ పల్మనాలజి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. నేతాజీ హాస్పిటల్ ఛాతీ వైద్య నిపుణులు ఎస్.జగదీష్, డాక్టర్ సుక్యనరెడ్డిలు మాట్లాడుతూ.. మేము ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల కోసం అధునాతనమైన పరికరాలతో నొప్పిలేని లాప్రోస్కోపి వైద్యసేవలతో పాటు మెరుగైన వైద్యసేవలు అందించడం కోసం భద్రాచలంలో నేతాజీ హాస్పిటల్ ప్రారంభించామని తెలియజేశారు. పేద ప్రజలకు తమ వైద్యశాల నుంచి ఉచిత వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో చర్లలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి విజయ వంతం చేసినందుకు ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు అవసరమైన వారికి ఉచితంగా గుండెకు సంబంధించిన ఈసీజీ, హెచ్‌బీ% రక్త పరిమాణ శాతం, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు నరసింహా రెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి సీపీఐ(ఎం) పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పార్టీలో పనిచేస్తూ అమరులైన కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీఐ(ఎం) భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య స్పష్టం చేశారు. ఆదివారం భద్రాచలం పట్టణ సీనియర్ పార్టీ సభ్యుడు జానయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ .. జానయ్య కుటుంబం మొత్తం మొదటి నుండి పార్టీలోనే కొనసాగుతుందని అన్నారు. పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, సీనియర్ నాయకులు జీ.ఎస్.శంకర్‌రావు, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, నాదెండ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యుడు డీ.సీతాలక్ష్మి, ఉస్తెల లక్ష్మి, జీవనజ్యోతి, లక్ష్మణ్, నాగరాజు, కుంజా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తుల వారు విశ్వకర్మయోజన పథకానికి ధరఖాస్తు చేసుకోండి

**-బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జీ.ఆనంద్‌గౌడ్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



చేతివృత్తి దారులందరూ విశ్వకర్మయోజన పథకానికి ధరఖాస్తుల చేసుకుని లబ్ధిపొందాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జీ.ఆనంద్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో కుంజా ధర్మారావు నివాసంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్రగుంట క్రాంతికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఓబీసీ సామాజిక సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వకర్మ యోజన ద్వారా 18 కులవృత్తుల వారు ఆన్‌లైన్ చేసుకుని లక్ష రూపాయల రుణం పొందే విధంగా కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలియజేశారు. మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పీసీ కేషవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్, తదితరులు పాల్గొన్నారు.